


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 291, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 9, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# కారణాలు కాదు
# హామీల అమలు ముఖ్యం



**- మాటల చాణక్యంతో ఆర్థిక నిస్సహాయతను రేవంత్ అధిగమిస్తారా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర ఏళ్లు గడుస్తున్న తరుణంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర ప్రధాన హామీల అమలు తీరుపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పెళ్లైన మూడు నెలలకే బిడ్డ పుడతారా అంటూ హామీల అమలుకు సమయం కావాలని కోరుతున్నప్పటికీ, సామాన్య ప్రజానీకం మాత్రం ఫలితాల కోసం వేచి చూస్తోంది.

**- అమలులోకి వచ్చిన పాక్షిక హామీలు**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం , ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలులోకి తెచ్చింది. ఇవి క్షేత్రస్థాయిలో ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాయి. అలాగే, గ్యాస్ సిలిండర్లను రూ. 500 కే అందించే పథకం కూడా లబ్ధిదారులకు అందుతోంది. అయితే, ఇవి కేవలం ఆరు గ్యారంటీలలోని ఒక భాగం మాత్రమే.

**- అపరిష్కృతంగా ఉన్న ప్రధాన హామీలు**

అత్యంత కీలకమైన మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 నగదు బదిలీ హామీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీనిపై కోట్లాది మంది మహిళలు ఆశలు పెట్టుకున్నారు. అలాగే, రైతులకు ఇస్తామన్న రూ. 15,000 రైతు భరోసా పంపిణీలో కూడా జాప్యం జరుగుతోంది. పాత బకాయిలు తీర్చడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో, కొత్తగా పెంచిన మొత్తాన్ని ఎప్పుడు ఇస్తారనే దానిపై స్పష్టత కరువైంది. యువతకు ఇస్తామన్న యువ వికాసం కార్డులు, నిరుద్యోగ భృతి వంటివి కూడా ఇంకా చర్చల దశలోనే ఉన్నాయి. అతి పెద్ద సవాల్ పెన్షన్ల పెంపు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు సహా అనేక వర్గాలకు ఇస్తున్న పెన్షన్లను భారీగా పెంచుతామని రేవంత్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు.కానీ ఇప్పటి వరకూ అమలు కాలేదు.

2లో..

## స్టాలిన్, మమతకు
# ఈసీ భారీ షాకులు

**- సర్వే జోస్యాల వేళ సంచలన నిర్ణయాలు**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఈ నెల 23న తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే 23, 29 తేదీల్లో రెండు విడతలుగా పశ్చిమబెంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇలాంటి కీలక సమయంలో ఈ రెండు రాష్ట్రాలకు ఈసీ వరుస షాకులిస్తోంది. ముఖ్యంగా ఈ రెండు రాష్ట్రాల విషయంలో పలు సర్వే సంస్థలు వెలువరిస్తున్న ఫలితాల వేళ ఈసీ నిర్ణయాలు సంచలనంగా మారాయి. అలాగే ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలైన డీఎంకే, టీఎంసీకి షాకులిస్తున్నాయి.తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మురుగనందాన్ని ఎన్నికల సంఘం ఇవాళ తప్పించింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.సాయి కుమార్‌ను కొత్త ప్రధాన కార్యదర్శిగా నియమించింది. అలాగే సీనియర్ అధికారి డేవిడ్సన్ దేవసిర్వతంపై వేటు వేసి ఆయన స్థానంలో మరో సీనియర్ ఐపీఎస్ అధికారి సందీప్ మిట్టల్‌ను విజిలెన్స్,అవినీతి నిరోధక

2లో..

## రోడ్ల నిర్మాణంతోనే
# జాతి నిర్మాణం

**- రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం**
**- పోర్టులను అనుసంధానిస్తూ ఈస్ట్ - వెస్ట్ కారిడార్ అభివృద్ధి ప్రణాళికలు**
**- గోదావరి పుష్కరాల్లోపు రోడ్ల మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశం**



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు–భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**- వివిధ నగరాలకు ఔటర్ కారిడార్లు**

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

**- రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి**

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్ఠంగా ఉండాలని,

2లో..

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై హైకోర్టులో విచారణ

**- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై ఈనెల 22న తుది తీర్పు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఈనెల 22వ తేదీన తుది తీర్పును వెలువరించనున్నట్లు తెలిపింది. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ వీడలేదు. ఈ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు బుధవారం తీర్పును వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం వాటి నిర్వహణలో జరిగిన అవకతవకలు జరిగాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేయగా వాటిపై నేటితో వాదనలు ముగిశాయి. ఈ క్రమంలోనే ఈ నెల 22వ తేదీన తుది తీర్పు వెలువరించనున్నట్లు హైకోర్టు తేల్చి చెప్పింది. 2024 మార్చి 14వ తేదీన జీవో నంబర్ 6ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో

2లో..

## నాదర్‌గుల్ భూములు
# బీఆర్ఎస్ హయాంలోనే రిజిస్ట్రేషన్

**బీఆర్ఎస్ ఆరోపణలకు పొంగులేటి కౌంటర్**

**- మీరు చేసిన తప్పులను మాకు అంటగడతారా.?**
**- నాదర్‌గుల్ భూములతో మాకేం సంబంధం**
**- హరీష్ ఆరోపణలపై మంత్రి పొంగులేటి ఫైర్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ శివారు నాదర్‌గుల్ భూముల విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. హరీష్ ఆరోపిస్తున్న సర్వే నంబర్ 613లోని భూములను 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు రిజిస్ట్రేషన్ చేసిందని అన్నారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో

2లో..

## కోట్ల విలువైన
# భూములు రూపాయికే

**- అమరావతిలో చంద్రబాబు అవినీతి చేస్తున్నారన్న జగన్**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఎకరా భూమి 99 పైసలు ఏపీలో గత కొంతకాలంగా వినిపిస్తున్న మాట ఇది. ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వస్తున్న వైఎస్ జగన్ తాజాగా ఏపీ ప్రభుత్వం భూ కేటాయింపులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, నేతలతో వైఎస్ జగన్ బుధవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై మాట్లాడిన జగన్ సంస్థలకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న భూకేటాయింపులపైనా విమర్శలు గుప్పించారు. రూపాయి తీసుకుని షాపుకు వెళ్తే చాక్లెట్ వస్తుందో లేదో తెలియదు కానీ ఏపీలో రూపాయికే కోట్ల విలువైన భూములు వస్తాయంటూ వైఎస్ జగన్ సెటైర్లు వేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం 99 పైసలకే ఎకరా భూమి కేటాయిస్తోంది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ వైఎస్ జగన్ ఈ విమర్శలు చేశారు. మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం ఐటీ సంస్థలకు 99 పైసలకు ఎకరా చొప్పున భూములు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నంలో టీసీఎస్ సంస్థకు 21.16 ఎకరాలు, కాగ్నిజెంట్ సంస్థకు 21.31 ఎకరాలను ఎకరాకు 99 పైసలు చొప్పున టోకెన్ ధరతో కేటాయించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎకరా 99 పైసలు అనే సింబాలిక్ ప్రైస్‌ను

2లో..

## హస్తినాపురంలో
# ఘోర రోడ్డు ప్రమాదం

**- స్కూటీని 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు**
**- స్పాట్‌లోనే ముగ్గురు మృతి**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉదయం, రాత్రి తేడా లేకుండా మద్యం సేవించి వాహనాలు నడిపే యువకుల నిర్లక్ష్యం మరోసారి ప్రాణాలను బలి తీసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్తినాపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

2లో..

## సీఎస్ఆర్ నిధులు ఖర్చు కాదు..
# సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం

**- వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల

2లో..

# లక్షల కుటుంబాలకు వరాలు

**- రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష**

2లో..



## లెబనాన్ పై
# ఇజ్రాయెల్ బాంబుల వర్షం

**- 10 నిమిషాల్లో 100 వైమానిక దాడులు**



జెరూసలేం (ప్రశ్న న్యూస్) లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం మరోసారి విరుచుకుపడింది. హెజ్బొల్లా సంబంధిత లక్ష్యాలపై భారీ స్థాయిలో వైమానిక దాడులు జరిపింది. ప్రస్తుత సంఘర్షణలో

2లో..

# జైపూర్ మెట్రో ఫేజ్-2 కు ఆమోదం

**- కేబినెట్ భేటీలో ప్రధాని మోదీ సంచలన నిర్ణయాలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జైపూర్ మెట్రో ఫేజ్-2 కు ఆమోదం, అరుణాచల్ ప్రదేశ్ లో రెండు భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఎరువుల సబ్సిడీ పెంపు వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. ఈ తీర్మానాలు పట్టణ అభివృద్ధి, ఇంధన భద్రత, రైతు సంక్షేమానికి గణనీయంగా దోహదపడతాయని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. బుధవారం కేంద్ర మంత్రివర్గం జైపూర్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్-2 విస్తరణకు ఆమోదం తెలిపింది. 41 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్‌లో 36 స్టేషన్లు ఉంటాయి. దీని మొత్తం ప్రాజెక్టు వ్యయం

2లో..

# కారణాలు కాదు హామీల అమలు ముఖ్యం

## - ఆర్థిక ఇబ్బందులు - రేవంత్ రెడ్డి సమర్థన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచుగా గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 7 లక్షల కోట్ల అప్పుల గురించి ప్రస్తావిస్తూ, ఖజానా ఖాళీగా ఉండటం వల్లే హామీల అమలులో జాప్యం జరుగుతోందని వివరిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తనను తాను సమర్థించుకోవడానికి ఉపయోగపడవచ్చు కానీ, ప్రజల్లో ఉన్న అసహనాన్ని తగ్గించలేకపోతున్నాయి. సంక్షేమ పథకాలకు నిధులు సర్దుబాటు చేయడం కోసం ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సి రావడం లేదా ఇతర అభివృద్ధి పనులకు నిధులు కోత విధించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడు ఆరు నెలల నుండి ఏడాది లోపు కనీస మార్పును ఆశిస్తారు. రెండున్నర ఏళ్లు దాటినా కీలక హామీలు అందకపోవడం వల్ల ప్రజల్లో నెమ్మదిగా వ్యతిరేకత మొదలయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి, గ్రామీణ ఓటర్లు కేవలం వివరణల కంటే, తమ ఖాతాల్లోకి వచ్చే నగదు లేదా తమ బతుకుల్లో వచ్చే మార్పునే గమనిస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వాక్చాతుర్యంతో ఎంతకాలం నెట్టుకొస్తుందో కానీ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి హామీల అమలులో పురోగతి చూపకపోతే అది పార్టీకి నష్టం చేకూర్చవచ్చు.

## - మాటలు కాదు.. చేతలు కావాలి

ప్రజాస్వామ్యంలో ఎన్నికల మేనిఫెస్టో అనేది ఒక పవిత్రమైన పత్రం. దానిని కేవలం ఓట్లు దండుకోవడానికి ఉపయోగించే కాగితం గా కాకుండా, ప్రజలతో చేసుకున్న ఒప్పందంగా భావించాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివరణలను పక్కన పెట్టి, ఆర్థిక వనరులను సమకూర్చుకుని మిగిలిన హామీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, మరో అవకాశం ఇస్తాం అని చెప్పే లోపే ప్రజల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురయ్యే ప్రమాదం ఉంది.

# స్టాలిన్, మమతకు ఈసీ భారీ షాకులు

డైరెక్టరేట్ (డీవీఏసీ), సాయుధ పోలీసుల బాస్ గా నియమించింది. ఈ నియామకాలను తక్షణమే అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు బదిలీ అయిన అధికారులను ఎన్నికలకు సంబంధించిన ఏ పోస్టులలోనూ నియమించకూడదని కూడా స్పష్టం చేసింది.మరోవైపు పశ్చిమబెంగాల్ లో అధికార టీఎంసీకి బహిరంగంగా ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎక్స్ లో చేసిన పోస్టులో ఈసీ ఈసారి పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు: నిర్భయంగా, శాంతియుతంగా, బెదిరింపులు లేకుండా, ప్రలోభాలు లేకుండా, దాడులు లేకుండా, బూత్ మరియు సోర్స్ జామింగ్ లేకుండా ఖచ్చితంగా జరుగుతాయని తెలిపింది. అయితే ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా హెచ్చరికల రూపంలో చెప్పడం వివాదాస్పదంగా మారుతోంది. అంతకు ముందే ఢిల్లీలో ఈసీని కలిసిన టీఎంసీ ఎంపీల బృందాన్ని ఫిర్యాదులు చేసేందుకు అవకాశం ఇవ్వకుండా ఐదు నిమిషాల్లోనే గెట్ అవుట్ అంటూ తరిమేశారంటూ ఎంపీ డెరెక్ ఓ్రబెయిన్ వెల్లడించారు.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

## - గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

## - పోర్టుల అనుసంధానమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

## - ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

## - తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు.
ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన భూములు రూపాయికే

ఏపీ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ పెట్టుబడులతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా ఐటీ పరిశ్రమలను ఎక్కువగా ఆకర్షించి ఏపీలో ఐటీ రంగం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.ఇందులో భాగంగానే ఏపీ ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్ పాలసీ (లిఫ్ట్) 4.0ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పాలసీ కింద ఏపీలో పెట్టుబడులు పెట్టే ఐటీ సంస్థలకు ఎకరం భూమి 99 పైసల చొప్పున కేటాయిస్తారు. అయితే ఇక్కడ కొన్ని నిబంధనలు కూడా ఉన్నాయి. భూములు పొందిన తర్వాత సదరు సంస్థ లేదా కంపెనీ నిర్దేశిత అనుమతులతో నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోగా నిర్మాణాలను ప్రారంభించకపోతే భూమలను వెనక్కి తీసుకునేలా నిబంధనలు పొందుపరిచారు. ఈ పాలసీ కింద భూముల రాయితీ పొందాలంటే ఐటీ, ఎలక్ట్రానిక్ సంస్థలు అయితే గత మూడు సంవత్సరాలలో ఫార్చ్యూన్ లేదా ఫోర్బ్స్ ర్యాంకింగ్‌లో లిస్టింగ్ అయ్యి ఉండాలి. కనీసం ఒక బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగి ఉండాలి. మూడు సంవత్సరాలలో కనీసం మూడు వేల మందికి ఉపాధి కల్పించటంతో పాటుగా ఎకరానికి సగటున 500 ఉద్యోగాలు కల్పించాలనే నిబంధనలు ఉన్నాయి.మరోవైపు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో భూముల ధరలు బాగా పెరిగిపోయాయి. దీంతో కంపెనీలు పెట్టుబడులు పెట్టాలంటే క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇలాంటి సంస్థలను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ పాలసీ తీసుకువచ్చింది.

# నాదర్‌గుల్ భూములు బీఆర్‌ఎస్ హయాంలోనే రిజిస్ట్రేషన్

ఉందని అన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో తమ ప్రభుత్వానికి ఏం సంబంధమని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా పాలన, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో వారి ప్రవర్తనను ప్రజలంతా గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఫైరయ్యారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే నాదర్‌గుల్ భూముల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సన్నబియ్యం పథకానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకనే ఇటువంటి దుష్ప్రచారానికి తెరలేపారని విమర్శించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణం పూర్తయితే బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందన్న భయంతో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డిని, అలాగే మద్యం పాలసీ, టూరిజం పాలసీల విషయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కావాలనే టార్గెట్ చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా వారికి అంటిన బురదను ఇప్పుడు మంత్రులందరికీ పూయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. నాదర్‌గుల్ భూముల విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలేనని పొంగులేటి కొట్టిపారేశారు. ప్రొహిబిటెడ్ భూముల్లో తమ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. హరీష్ రావు చెబుతున్న కంపెనీల్లో తమ కుటుంబ సభ్యులెవరూ లేరని అన్నారు. తన కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని హరీష్ రావుకు సవాల్ విసిరారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లోనే మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసిందని ఆధారాలతో సహా చూపుతానని అన్నారు. ఈ భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అప్పుడు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందన్నారు. నాలా కన్వర్షన్ విషయంలో సదరు సంస్థలు కోర్టుకు వెళ్తే అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక అవి ప్రభుత్వ భూములని కౌంటర్ దాఖలు చేసామన్నారు. గతంలో వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి వాటాలు దక్కలేదని ఇప్పుడు తమపై నిందలు వేయడం సరైంది కాదని మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విమర్శించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై హైకోర్టులో విచారణ

జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి సహా పలువురు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియలో రూల్స్‌ను ఉల్లంఘించారంటూ పిటిషనర్లు వ్యాఖ్యానించారు. తమపై అభియోగాలు మోపే ముందు తమ వైపు నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సాగుతోందని హైకోర్టుకు తెలిపారు.
అయితే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే తన రిపోర్టును తయారు చేసిందని సర్కార్ హైకోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి రూల్స్ ప్రకారమే ముందుకు వెళ్తున్నామని అందుకే కమిషన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం అటు ప్రభుత్వం తరఫు వాదనలు, ఇటు పిటిషనర్ల తరఫు వాదనలను సుదీర్ఘంగా విన్న అనంతరం బుధవారం ఇవ్వాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈనెల 22వ తేదీన ఏం తీర్పు రానుంది అనేది రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే దానిపై ఉత్కంఠ వీడనుంది.

# హస్తినాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

మద్యం మత్తులో కారును ఓవర్ స్పీడ్‌తో నడిపిన వ్యక్తి స్కూటీతో పాటు రోడ్డు పక్కన నడిచి వెళుతున్న యువకుడిని ఢీకొట్టాడు. దాదాపు 100 మీటర్ల వరకు స్కూటీనీ ఈడ్చుకెళ్లి ఆ తర్వాత కారు పల్టీ కొట్టింది. ఈ భయంకరమైన యాక్సిడెంట్‌లో స్పాట్‌లోనే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు శివ, సందీప్‌గా గుర్తించారు. వీరు మహవీర్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదవుతున్నారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు ప్రాణాలు కోల్పోగా అతడి వివరాలు తెలియాల్సి ఉంది. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలేజీ విద్యార్థులు నడి రోడ్డుపై ఆందోళనకు దిగారు. ఘటనకు కారణమైన డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులను శాంతిపజేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో మద్యం సేవించి వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో మరోసారి స్పష్టమైంది. కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎస్ఆర్ నిధులు ఖర్చు కాదు.. సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం



ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు.
విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.

# లక్షల కుటుంబాలకు వరాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు భూ సమస్యల నుంచి విముక్తి కల్పిస్తూ, వారి ఆస్తులకు పూర్తి భద్రత కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న అనేక రెవెన్యూ వివాదాలకు చరమగీతం పాడుతూ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక అడుగులు వేసింది. బుధవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో, లక్షలాది కుటుంబాలకు వరంగా మారే కీలక ఆదేశాలు జారీ చేశారు.

## - రీసర్వే 2.0కు పక్కా ప్రణాళిక

గత ప్రభుత్వ హయాంలోని రీసర్వే అస్తవ్యస్తంగా మారిందని, దానిని సరిదిద్దేందుకు 'రీసర్వే 2.0'ను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, రాష్ట్రంలోని 1.12 కోట్ల మంది రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటివరకు సర్వే పూర్తయిన 6,976 గ్రామాల్లో 5,717 గ్రామాలకు సంబంధించి 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మిగిలిన 1,259 గ్రామాల్లోని 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి అందించాలని సీఎం ఆదేశించారు. ఆ తర్వాత వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని గట్టిగా సూచించారు.

## - ఇనాం భూములకు విముక్తి

రాష్ట్రంలో ఏళ్ల తరబడి సంక్లిష్టంగా మారిన ఇనాం భూముల సమస్యకు చంద్రబాబు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను నిషేధిత ఆస్తుల జాబితా (22ఏ) నుంచి తొలగిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు ఇతర సర్వీస్ ఇనాంల పరిధిలోని మరో లక్ష ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించేందుకు వీలుగా కొత్త చట్టం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2019లో టీడీపీ ప్రభుత్వం దీనిపై ఆర్డినెన్స్ తీసుకొచ్చినా, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో లక్షలాది కుటుంబాలు నష్టపోయాయని, వారికి న్యాయం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## - 75 లక్షల కుటుంబాలకు ఆస్తి హక్కు

పేద, మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట కల్పిస్తూ ముఖ్యమంత్రి మరో కీలక నిర్ణయం ప్రకటించారు. 2016కు ముందు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల్లో ఇంటి పట్టా పొందిన సుమారు 75 లక్షల కుటుంబాలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. ఈ నిర్ణయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను అమ్ముకునేందుకు, బహుమతిగా ఇచ్చేందుకు లేదా రుణాలు పొందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇది లక్షలాది పేద కుటుంబాలకు నిజమైన ఆస్తిగా మారనుంది. అలాగే, రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ కింద ఉన్న 13.59 లక్షల ఎకరాల్లో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాలకు త్వరలో పూర్తి హక్కులు కల్పించనున్నారు.

## - భూ రికార్డులకు బ్లాక్‌చెయిన్ భద్రత

ప్రజల ఆస్తులకు పటిష్టమైన రక్షణ కల్పించేందుకు సాంకేతికతను వినియోగించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ రికార్డును డిజిటలైజ్ చేసి, భూ యజమాని మొబైల్‌కు సాఫ్ట్ కాపీ పంపాలని ఆదేశించారు. ఈ-కేవైసీ పూర్తి చేసిన తర్వాత రికార్డులను బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రపరచాలని సూచించారు. దీనివల్ల యజమాని ఆధార్, ఈ-కేవైసీతో తమ రికార్డులను లాక్ చేసుకోవచ్చు. యజమానికి తెలియకుండా భూ లావాదేవీలు జరగకుండా ఇది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లెబనాన్ పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

ఇదే అతిపెద్ద దాడిగా నిలిచింది. కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే 100కి పైగా హెజ్బొల్లా కమాండ్ సెంటర్లు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. బీరుట్ దక్షిణ శివార్లు, దక్షిణ లెబనాన్, తూర్పు బెకా లోయ ప్రాంతాలు ఈ దాడులతో దద్దరిల్లాయి. ఈ ప్రాంతాలన్నీ హెజ్బొల్లాకు పట్టున్నవే కావడం గమనార్హం. 1982 తర్వాత లెబనాన్ పై ఇదే అతి పెద్ద దాడి. ఈ దాడిలో ప్రముఖ మతపెద్ద సాదిక్ అల్ నబుల్సీ కూడా మృతి చెందినట్టు తెలుస్తోంది. ఈ దాడుల తీవ్రతకు అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, వందల మంది గాయపడ్డారు. స్థానిక ఆసుపత్రులన్నీ క్షతగాత్రులతో నిండిపోయాయి. శిథిలాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉంటారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి లెబనాన్‌లో మృతుల సంఖ్య 1,500 దాటింది. వీరిలో 130 మంది చిన్నారులు ఉన్నారు. దేశ జనాభాలో ఐదో వంతుకు సమానమైన 12 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరిలో ఎక్కువమంది షియా ముస్లిం వర్గానికి చెందినవారే. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన కొద్ది గంటలకే ఈ దాడులు జరగడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన ఈ ఒప్పందం లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని కొందరు భావించినా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం దీనిని ఖండించింది. మరోవైపు, ప్రాంతీయ శాంతి ప్రయత్నాల్లో తమ దేశాన్ని కూడా భాగం చేయాలని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్ కోరుతున్నారు. ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖమేనీ హత్య తర్వాత హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు చేసింది. అయితే, అమెరికా-ఇరాన్ ఒప్పందం తర్వాత హెజ్బొల్లా ఎలాంటి దాడులకు పాల్పడినట్లు ప్రకటించలేదు. 'చారిత్రక విజయం' సమీపంలో ఉందని ప్రకటించిన హెజ్బొల్లా, అధికారికంగా కాల్పుల విరమణ ప్రకటించే వరకు నిరాశ్రయులు ఇళ్లకు తిరిగి రావద్దని సూచించింది. ఇరాన్ ప్రయోజనాల కోసం హెజ్బొల్లా దేశాన్ని యుద్ధంలోకి నెట్టిందని లెబనాన్‌లో విమర్శలు ఉన్నప్పటికీ, షియా సమాజంలో ఆ సంస్థకు బలమైన మద్దతు కొనసాగుతోంది. సరిహద్దుల్లోకి ప్రవేశించి, హెజ్బొల్లా మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసి, భద్రతా బఫర్ జోన్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు పనిచేస్తున్నాయి. దీనివల్ల యుద్ధం ముగిసిన తర్వాత కూడా నిరాశ్రయులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం లెబనాన్‌లో పాఠశాలలు సైతం శరణార్థి శిబిరాలుగా మారగా, లక్షలాది మంది తీవ్ర మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.

# జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

రూ. 13,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ నిర్ణయం సుస్థిర పట్టణ వృద్ధికి ఒక ముఖ్యమైన ప్రేరణగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "జైపూర్ ఒక పెద్ద మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిద్ధంగా ఉంది! జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేబినెట్ ఆమోదం సుస్థిర పట్టణ వృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు. ఇది కనెక్టివిటీని పెంచుతుంది, రద్దీని తగ్గిస్తుంది, 'జీవన సౌలభ్యాన్ని' మెరుగుపరుస్తుంది" అని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అరుణాచల్ ప్రదేశ్ లో రెండు జలవిద్యుత్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడాన్ని కూడా ప్రధాని మోదీ ప్రశంసించారు. వీటిలో కలై-×× జలవిద్యుత్ ప్రాజెక్టు ముఖ్యమైనది. లోహిత్ నదిపై, అంజావ్ జిల్లాలో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు రూ. 14,105.83 కోట్ల పెట్టుబడికి ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు విద్యుత్ సరఫరాను బలోపేతం చేస్తుందని, సుస్థిర శక్తిని ఉత్పత్తి చేస్తుందని, ప్రాంతానికి మౌలిక సదుపాయాలు, అవకాశాలను తెస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రాంతీయంగా విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు దేశీయ ఇంధన భద్రతకు ఇది తోడ్పడుతుందని ఆయన నొక్కిచెప్పారు.కమలా జలవిద్యుత్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, ఇది భారతదేశ స్వచ్ఛమైన ఇంధన వాతావరణ వ్యవస్థకు బలాన్ని చేకూరుస్తుందని ప్రధాని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది, కురుంగ్ కుమే జిల్లాల్లో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సీసీఈఏ వ రూ. 26,069.50 కోట్ల పెట్టుబడిని ఆమోదించింది. విద్యుత్, మౌలిక సదుపాయాలు, సమాజ సంక్షేమంపై దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధిని ఇది ప్రోత్సహిస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులు ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని ఆయన వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ కోసం ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ రేట్ల పెంపును ప్రధాని మోదీ స్వాగతించారు. ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ రైతుల సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి అత్యంత ప్రధానమని ఆయన నొక్కి చెప్పారు. "ఈ దిశగా, 2026 ఖరీఫ్ సీజన్ కోసం పోషక ఆధారిత సబ్సిడీల పెంపును ఆమోదించారు. ఇది మన అన్నదాతలకు గతంలో మాదిరిగానే సరసమైన ధరలకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తుంది" అని ప్రధాని అన్నారు.
ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులకు రూ. 41,534 కోట్ల సబ్సిడీని ఆమోదించారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 12 శాతం ఎక్కువ. ఈ సబ్సిడీ రేట్లు 2026 సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తూ, వారికి నిరంతర మద్దతును అందిస్తుందని వెల్లడించింది.

# “శ్రీ , శ్రీ” లతో శివమెత్తిన బద్రప్పా..

- “3”దశాబ్దాల అనుభవం ఇదేనా.? రోజురోజుకీ “ అసోసియేషన్”పై నమ్మకం సన్నగిల్లుతుందా.?
- “50”ఏళ్ల ఆనవాయితిని సమాధి చేసింది ఎవరు.?
- నిర్లక్ష్యం ఖరీదికి కాలం కాటేసింది:బద్రప్ప.
- అధికారులు,పాలకుల మధ్యలో కమీషన్ ఏజెంట్లు సతమతం
- ముప్పై ఏళ్ల క్రితం గౌరవం, మూడేళ్లుగా ముసుకు దొంగల వీరంగం.?
- రైతు రాజ్యంలో కలుపు మొక్కలు,మార్కెట్లో కమీషన్ ఏజెంట్ల బాధలు





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) విలువలు,గౌరవాలు, మర్యాదలు కనుమరుగు అవుతున్నాయా.? సమాజంలో అన్నింటికన్నా ఉత్తమమైనది,విలువైనది “రైతన్న పంటను”మార్కెట్ లో విక్రయించడం.నలఫ్పై ఏళ్ల క్రితం”కూరగాయల”వ్యాపారం విలువలతో కూడిన అంశం.ప్రస్తుతం నలుగురితో కూడిన నరకం.నయా ట్రెండ్ తో నయవంచనకు గురౌతున్న కమీషన్ ఏజెంట్లు.రైతు కమీషన్ మాల్ లేక,ఖరీదు పంటతో కన్నీటిపర్యంతానికి చిరునామాగా నిలిచిన సగానికి పైగా ట్రేడర్స్.అలవాటైనా ప్రాణానికి అదే దిక్కు అయినట్లు వదలము, బెదరము,నష్టమో లాభమో అంటూ చివరిదాకా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ సాగుతున్నారు.పాలకుల అండదండలు అంతంత మాత్రమే,ఇటు అన్నదాతలను వదులు కోలేము.అటు వ్యాపారము మానుకోలేము.డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమీషన్ ఏజెంట్ల బాధలు.

### అమాయకుల చెతిలో బ్రహ్మాస్త్రం,అసోసియేషన్ ఓ హాస్యాస్పదంగా మారిందా:? బద్రప్ప.

సికింద్రబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ 1978 లో మార్కెట్ పెద్దలు ఏర్పాటు చేసిన విషయం విదితమే.అప్పట్లో మార్కెట్లో కమీషన్ ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేవాళ్లు మార్కెట్ పెద్దలు.యాభై ఏళ్ల క్రితం ఎవ్వరికైనా సమస్య ఉత్పన్నం అయితే అందరూ ఏకమై సమస్యలు పారద్రోలే విధంగా పోరాటం చేసేవారు.అధికారం కోసమో,పేరు ప్రతిష్ఠల కోసమో పోరాటం చేసేవారు కాదు,సమస్య పట్ల చిత్తశుద్ధి,మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా భవిష్యత్తులో అందరి కోసం ఆదర్శంగా నిర్ణయాలు తీసుకునే వారు,అందుకే కాబోలు వ్యాపారం,స్నేహం,
అన్నదాతలతో అవినాభావ సంబంధం మరింత దృఢంగా బలపడే విధంగా ముందుకు సాగే వారు అప్పటి పెద్ద మనుషులు.ప్రస్తుతం కూర్చి వ్యామోహంలో సేవలు మరిచి (భజన మండలి)చెంతన చేరే ప్రబుద్ధుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని సూచిస్తున్నారు కమీషన్ ఏజెంట్ ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్న సదరు కమీషన్ దారులు తన మనో వేదనను న్యూస్ టైం తో ఇలా పంచుకున్నారు.మోండా మార్కెట్ నుంచి మొదలు కొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ వరకు తన సేవలు అందించిన వ్యక్తి సదరు కమీషన్ ఏజెంట్ “బద్రప్ప”.అయితే ఆయన మాటల్లోనే కొన్ని విషయాలు ఆవిష్కృతం చేశారు.గత కొంతకాలంగా బోయిన్ పల్లి మార్కెట్ లో వింత వింతలు చోటు చేసుకోవడం గమనార్హం.అందరు ఉన్నారనే ధైర్యంతో ముందడుగు వేసే ట్రెడర్స్ కి వెనుతిరుగుతే అంతా శూన్యమే.? మేమున్నాం అంటూ భరోసా ఇచ్చే వారు సైతం సమయానికి అదృశ్యం అవుతారు.ఉదాహరణకు బోయిన్ పల్లి మార్కెట్ లో ఏమైనా సంఘటనలు చోటు చేసుకుంటే మా దృష్టికి రాలేదు అంటూ రాగాలు తీసే వారు ఎవరో అందరికీ తెలుసు.? సమాజానికి కనిపించే మార్కెట్ లో మౌళిక సమస్యలేకాదు,అంతర్గతంగా అందరిలో ఉప్పెనలా కెరటాలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి.కానీ ఎవ్వరూ సాహసించి నలుగురితో పంచుకునే అవకాశం లేకుండా అడ్డుపడే వాళ్లు గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అంటున్నారు అప్పా.తల దించుకోవాల్సిన విషయం ఏమిటంటే మేము మేము అంటూ ముందు వరుసలో ఉండే మార్కెట్ పెద్దలు,బోయిన్ పల్లి మార్కెట్ కి వచ్చి రెండున్నర దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటి వరకు అసోసియేషన్ కార్యాలయం లేక దేవాలయం,సొంత దుకాణాల్లో చర్చలు, సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్పా,చేసింది ఏమీ లేదు, ఇలా నిలదీస్తే మీకేమైనా తెలుసా ఉన్నతాధికారులకు వందల సార్లు లేఖలు అందజేశామని మాటలు తూటాలా పేలుస్తారు.చిత్తశుద్ధి లేని ప్రయాణం గమ్యం చేరదు.అలాని నేను ఎవ్వరినీ విమర్శిస్తలేను.ఇరవై ఐదు సంవత్సరాలు మీరేమి చేసారని నిలదీస్తే ఏమైనా సమాధానం ఉండాలి కదా, అసోసియేషన్ కి చెందిన బీరువాలో అధికారులకు, పాలకులకు ఇచ్చిన లేఖలు, చర్చించి నిర్ణయాలు తీసుకున్న రిజిస్టర్లు తప్ప మరేమీ కన్పియ్యవు.చివరకి ఐదు,ఆరు దశాబ్దాల నుంచి వస్తున్న ఆనవాయితీ (సదరు కమీషన్ ఏజెంట్ మరణిస్తే షాపు ముసి నివాళులు అర్పించాలి) అంశాన్ని సైతం వీరి నిర్లక్ష్యం వల్ల శాస్వతంగా బంద్ ని అధికారులు తొలగించారు.ఇది నా ఒక్కడి కోసం మాట్లాడే విషయం కాదు మొన్నీ మధ్య”సదరు కమీషన్ ఏజెంట్ మిర్యాల రమేష్”అనివార్య కారణాల వల్ల కాలం చేస్తే కనీసం ఆయన ఆత్మ శాంతి కోసం బంద్ పాటించే విధంగా మార్కెట్ పెద్దలు నిర్ణయాలు తీసుకోకుండా పదే పదే మార్కెట్ బంద్ పాటిస్తూ కమిటీ,రైతులు దృష్టిలో నిలదీతకు గురి అయ్యారు.ఈ నేపథ్యంలో కమిటీ శాస్వతంగా మార్కెట్ బంద్ పై ఇక భవిష్యత్తులో ఎవ్వరూ బంద్ చేయకూడదు అంటూ రాజముద్ర వేసింది.ఇది ఎవరి పుణ్యం అసలు మార్కెట్ అధికారులు,పాలకమండలి నిర్ణయాలను తప్పు పట్టాల్సిన అసోసియేషన్ వారి నిర్ణయాలకు జై అనడం సరికాదన్నారు.అవసరమైతే ప్రతి నెలా వచ్చే “అమావాస్య”ను వదులు కొని,మరణానికి బంద్ ఉండే విధంగా అధికారులను,కమిటీని కోరుతే బాగుంటుందని నా వ్యక్తి గత అభిప్రాయంఅన్నారు.రాను రాను ఇలా మరెన్నో కఠినమైన నిర్ణయాలు అధికారులు తీసుకునే అవకాశం లేకపోలేదు.అందరు కలిసి ఉంటే గానీ ఏది ముందుకు సాగదు.మరో విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ లో మౌళిక సమస్యల పై ముందుగా గళమేత్తింది ఎవరు?ఓ సాద సీదా “హమాలీ”పోరాటమే ఈటెల ధర్న కి వేదికైంది.ఎం అసోసియేషన్ లేఖలతోనేసరిపెడుతుందా,ముందడుగు వేయదా.వ్యక్తి గత విషయాలకు మాత్రమే మార్కెట్ లో ధర్నాలు, నిరసనలు శాంతియుతంగా తెలిపే మార్కెట్ పెద్దలు.చివరకి “లోక యుధలో”కాంప్రమైజ్ తో కథ కంచికి చేరే విధంగా లోలోపల కథ ముగిస్తారు పెద్దమనుషులు.బోయిన్ పల్లి మార్కెట్ లో ఒక్కొక్కరిది ఒక్కొక్క దీన గాథ.కానీ ఎవ్వరూ అసోసియేషన్నీ సంప్రదించరు.? బయటకు చెప్పని బాధితుల సంఖ్య చాంతాడంత ? మరో విషయం ఏమిటంటే నేను ఎవర్నీ ఉదేసించి మాట్లాడడం లేదు, నలుగుర్ని బాధ పెట్టే విధంగా వ్యవహరించడం లేదని,అందరి బాగోగులు కోసం జరుగుతున్న సమస్యలు పై గళం ఎత్తడమే తప్ప మరోకర్నీ ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు.అదిగాక ఈమధ్య మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసినవారిలో అధ్యక్షుడు,కార్యదర్శి లేకుండా కలవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఒకవేళ మార్కెట్ ముఖ్య పెద్దలు ఉంటే మరిన్ని గ్రౌండ్లో తలెత్తుతున్న విషయాలపై ఎంపీ తో చర్చించేవారు కదా.అసలు ఎక్కడికి పోతుంది మార్కెట్ సాంప్రదాయం భావితరాలకు ఎం సందేశం ఇస్తున్నారు ఈ మార్కెట్ పెద్దలు.? అనుభవం లేని వ్యక్తులకు పెద్ద పీఠం వేస్తూ, వారి అనుభవం మాత్రం నాలుగు గోడలకుపరిమితం చేస్తుంది ఎవరు.?ఏదేమైనా అసలు బోయిన్ పల్లి మార్కెట్ లో గతం వలేవ్యాపారం లేక,పద్దులు పెరిగిపోయి,వసూళ్లు గాక,ఇటు వ్యాపారం,అటు మౌళిక సమస్యలు శివ నాట్యం చేస్తున్నప్పటికీ ఎవ్వరికీ పట్టి పట్టనట్ల వ్యవహరించడం సరికాదన్నారు.మరీ ముఖ్యంగా మారు మూల ప్రాంతంలో సైతం మంచినీటి సరఫరా ఉంది.కానీ నగరం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో మాత్రం గ్లాసు మంచినీళ్లు దొరకని వైనం కళ్ల ముందు కన్పిస్తుంది అంటే ఏమిటి వింత.? పట్టదా ఇదంతా ఎవరికి.? దీనికి కారణం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఎదుటి వాళ్లకి అవకాశం ఇవ్వడమే తప్ప మరేమీ కాదు.అనుభవస్థులను పరిగణనలోకి తీసుకుంటే కనీసం సలహా సూచనలు ఇస్తారు,కానీ ఎంత సేపు మేము చేసేదే మార్క్ అదేమోనార్క్.మమ్మల్నీ ఎవరు నిలదీయరు అనుకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు మార్కెట్ వర్గాలు.ఇప్పటికైనా సేవ చేసే దృక్పథం ఉంటేనే నలుగురికి మేలు జరుగుతుంది,లేకపోతే పదిమందికి లాభం అవుతుంది.? ఈ సూక్ష్మాన్నీ గ్రహిస్తే గ్రహస్థితి బాగుంటుంది.లేక పోతే గతం పునరావృతం అవుతుంది.

## జాగృతిలో చేరిన నడిగడ్డ

## పోరాట సమితి నేత రంజిత్ కుమార్

**హైదరాబాద్** నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ బుధవారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరారు. అంతకుముందు అయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆశయాలు విస్మరించబడ్డాయని, కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు మరింత దిగజారాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల సాధన కోసం కవిత గారి నాయకత్వంలో ముందుకు సాగాలని తమ నడిగడ్డ హక్కుల పోరాట సమితి నిర్ణయించుకుందని తెలిపారు.

## ఆసుపత్రిలో చలి వేంద్రం ప్రారంభం

**పటాన్ చెరు** గత ఎనిమిది సంవత్సరాలుగా వేసవిలో ఏర్పాటు చేస్తూ బాటసారులకు బాసటగా నిలుస్తున్న చలి వేంద్రాన్ని మాద్రి పృథ్వీరాజ్ ప్రారంభించారు. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయబడింది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు మరియు ప్రజలు ఎండ తీవ్రతలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ హైమావతి, ఆసుపత్రి సిబ్బంది, ఎండీ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నిర్మాణం

### - బ్లాక్ బ్రిడ్జిలో ఇరుక్కున్న కార్మికులు

**సిర్పూర్ కాగజ్ నగర్** సిర్పూర్ కాగజ్నగర్లో ఘోర ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న రైల్వే బ్లాక్ బ్రిడ్జ్లో కార్మికులు ఇరుక్కున్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం పెద్దవాగు రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న బ్లాక్ బ్రిడ్జ్లో ఇద్దరు కార్మికులు ఇరుక్కున్నారు. తొటి సిబ్బంది ఒక కార్మికుడిని ఆసుపత్రికి తరలించారు. బ్రిడ్జి కింద ఇరుక్కున్న మరో కార్మికుడికి ఘటనా స్థలంలోనే చికిత్స అందిస్తున్నారు.

## నేటి నుంచి మొక్క జొన్న

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల** కోరుట్ల అసెంబ్లీ నియో జకవర్గంలోని మూడు మండ లాల్లో ఈ నెల 9న మొక్క జొన్న



కొనుగోలు కేంద్రాలు ప్రారంభనీకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.బుధవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి మార్క్ ఫెడ్ ఎండిని అత్యవసరంగా కోరుట్ల నియో జకవర్గం పరిధి మూడు మండ లాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించను న్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరుకు సహకరించిన బడుగు,బలహీనవర్గాల నేత, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కోరుట్ల నియోజకవర్గ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకృతజ్ఞతలు తెలిపారు.

# నగరంలో కొత్త దందా

## –అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్ల రాయుళ్లు

- రిపోర్టర్లు రాసిన కట్టింగ్ ల ఆధారంగా ఫిర్యాదులు, వసూళ్లు
- కుల, యువజన, విద్యార్థి సంఘాల పేర్లతో ఫిర్యాదుల వరద
- సంఘ సేవకులు కాదు, రిపోర్టర్లు అసలే కాదు, కచ్చితంగా వసూళ్ల రాయుల్లే

( ఆర్ కె-- ప్రశ్న న్యూస్ బ్యూరో)



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాల చుట్టూ కొత్త రకమైన వసూళ్ల దందా వేగంగా విస్తరిస్తోంది. కుల సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల పేర్లతో కొంతమంది వ్యక్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తూ అక్రమ నిర్మాణదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. అసలు సమస్య పరిష్కారం వీళ్లకు అవసరం లేదు, వసూళ్ల కోసం ఫిర్యాదు చేయడమే ఒక వ్యాపారంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఫిర్యాదు, వసూళ్లు, సెటిల్మెంట్: కొత్త ఫార్ములా

అక్రమ నిర్మాణాల దందాలో ముఖ్యంగా కనిపిస్తున్న పద్ధతి “ఫిర్యాదు చేసి వసూలు చేయడం”. మొదట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం, ఆ తర్వాత సిబ్బంది, అధికారులపై తీవ్రంగా వత్తిడి తేవడం, అధికారుల చుట్టూ ప్రతిరోజు తిరగడం వాళ్ళతో వాగ్వాదానికి దిగడం, అక్రమ నిర్మాణదారులకు సిబ్బంది, అధికారులచే ఫోన్ చేయించడం తర్వాత అక్రమ నిర్మాణదారులను సంప్రదించి ‘సెటిల్మెంట్’ పేరుతో డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతోంది. ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలన్న లేదా మరిన్ని ఫిర్యాదులు ఆగాలంటే భారీ మొత్తాలు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు.

### ప్రెస్, యూట్యూబ్ కార్డులతో బెదిరింపులు..

కొంతమంది వ్యక్తులు తమ వద్ద ప్రెస్ ఐడి కార్డులు, యూట్యూబ్ ఛానల్ ఐడీలు ఉన్నట్లు చూపిస్తూ అక్రమ నిర్మాణదారులను హడలెత్తిస్తున్నారు. వార్తలు రాస్తామంటూ, వీడియోలు తీస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే వీరిలో చాలామందికి జర్నలిజం గురించి కనీస అవగాహన కూడా లేదని, 90 శాతం మందికి అసలు వార్తలు రాయడం లేదని కేవలం కొన్ని ఆర్ ఎన్ ఐ ఉన్న పత్రికలకు ప్రతినెల 500 చెల్లించి ఐడి కార్డు తెచ్చుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు, ఇక యూట్యూబ్ ఛానల్ ల పేరుతో ఐడి కార్డులు వాళ్లకు వాళ్లే తయారు చేసుకుని యదేచ్ఛగా వసూల్ దందా చేస్తున్నారు. కొంత మందికి ఎలాంటి విద్య అర్హతలు లేకుండా యూట్యూబ్ ఛానల్ ఐడి కార్డులు పెట్టుకొని తమ దందా కొనసాగిస్తున్నారు. మరికొంత మందికి సరైన విద్యార్హతలు లేకుండా “రిపోర్టర్లు” అంటూ తిరుగుతూ, అక్రమ నిర్మాణాలు చేసేవాళ్లను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### పత్రిక కట్టింగ్లతో అధికారులపై ఒత్తిడి..

కొంతమంది రిపోర్టర్లు రాసిన వార్తల కట్టింగ్లను ఆధారంగా చూపిస్తూ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం కూడా ఈ గ్యాంగుల మరో వ్యూహంగా మారింది. “ఇదిగో ఇప్పటికే వార్త వచ్చింది” నేను కూడా రాస్తాను, లేదా నేనే రాయించాను, ఆ రిపోర్టర్ నా క్లోజ్ ఫ్రెండ్ అంటూ అధికారులు, అక్రమ నిర్మాణదారులపై ఒత్తిడి పెంచి తమ డిమాండ్లను నెరవేర్చించుకుంటున్నారు.

### ఫిర్యాదులపై స్పందన రాకపోతే ఆర్.టి.ఐ తో..

వసూళ్ల రాయుళ్లకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందన రాకపోతే, సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ)ను ఆయుధంగా మార్చుకుని అధికారులను ఇబ్బంది పెడుతున్నారు. కొంతమంది వసూళ్ల రాయుళ్లకు కొంతమంది న్యాయవాదులు తోడు కావడంతో వరుసగా ఆర్టీఐ దరఖాస్తులు పెట్టి, ఫైళ్ల వివరాలు అడిగి అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాల సమస్య పరిష్కారం కాకుండా అక్రమ నిర్మాణదారులపై అనవసర భారమే పెరుగుతోంది.

### దండుపాళ్యం స్టైల్ దందా..?

అక్రమ నిర్మాణాల మొత్తం వ్యవహారం చూసిన ప్రజలు “దండుపాళ్యం బ్యాచ్లా వ్యవహరిస్తున్నారు” అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్న అసలు లక్ష్యం పక్కనపెట్టి, సంఘాల పేరుతో ఫిర్యాదులు, ఆర్టిఐలు చేసి దాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవడం ప్రమాదకరంగా మారింది. దీనితో వాస్తవాలు రాస్తున్న నిజమైన రిపోర్టర్లకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. వార్తలు రాసే వాళ్ళ కంటే వసూలు చేసే వాళ్లే 95% మంది ఉండడం సమాజానికి నష్టంగా మారుతుంది.

### అధికారుల అవినీతి కారణమా.?

అక్రమ నిర్మాణాల దందా పెరగడానికి ముఖ్య కారణం మున్సిపల్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారుల తీవ్ర అవినీతి కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అనుమతి ఇస్తున్న సమయం నుండే భారీగా లంచాలు తీసుకొని సరైన సమయంలో చర్యలు తీసుకోకపోవడం, అక్రమ నిర్మాణదారులకు పూర్తి అండగా ఉండడం వల్లే ఇలాంటి మధ్యవర్తుల గుంపులు పెరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. మున్సిపల్ శాఖలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు ఒక్కొక్క అధికారి అక్రమ సంపాదన కోట్లలో ఉందనడంతో పాటు మరి కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారులు అయితే ఏకంగా 100 కోట్ల పైననే ఉన్నట్లు తెలుస్తోంది. టౌన్ ప్లానింగ్ లో చిన్న ఉద్యోగం అయిన చైన్ మెన్ లు కొంతమంది 10 కోట్ల పైనే అక్రమ సంపాదన కూడపెట్టారని గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి.

### పోలీసుల ప్రత్యేక నిఘా అవసరం..

విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, సొసైటీల పేరుతో వస్తున్న ఫిర్యాదుల వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తెలుసుకోవడానికి పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. అక్రమ నిర్మాణాలపై నిజమైన ఫిర్యాదులను గుర్తించి, దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పనిసరి అయినప్పటికీ వాటిని వసూళ్ల సాధనంగా అధికారులు మార్చడం మున్సిపల్ శాఖకు ప్రమాదకరం మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించి ఈ దందాను అరికట్టకపోతే మున్సిపల్ శాఖపై, చట్టాలపై ప్రజల నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది.

## బాధిత కుటుంబానికి రాజకీయ నాయకుల పరామర్శ - ప్రగాఢ సంతాపం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల బీజేపీ సీనియర్ నాయకుడు క్యాతం తిరుపతిరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తెలుసుకున్న భాజపా కిసాన్ జాగరణ్ సంస్థ అధ్యక్షుడు పి. సుగుణాకర్ రావు, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చెన్నాడీ అమిత్ కుమార్ బుధవారం కోరేం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రగడ్డం స్వామి రెడ్డి, నాయకులు డబ్బు సుజన్ రెడ్డి, కొమ్మల ఆనంద్ రెడ్డి, వన్నెల రమణారెడ్డి, జంపుక ఆనంద్, ఎర్రగడ్డం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**- గ్రామ సర్పంచ్,పాలకవర్గం సభ్యులు**

**- వార్డు సభ్యులు బరిగె రాధా -రమేష్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలోని 8వ వార్డు సభ్యులు బరిగె రాధా - రమేష్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను బుధవారం గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య -మహేష్,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బరిగె రాధా - రమేష్ దంపతులు మాట్లాడుతూ..."మా పెళ్లిరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించి, మాకు ఆశీస్సులు అందించిన గ్రామ సర్పంచ్ కి, పాలకవర్గ సభ్యులకు, కుటుంబ సభ్యులకు,బంధువులకు, మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గ్రామ ప్రజల సేవలో ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని" తెలిపారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..."బరిగె రాధా - రమేష్ దంపతులు గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఇలాగే వారు సుఖసంతోషాలతో ముందుకు సాగాలని కోరుకుంటూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాము", గ్రామభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమం సంతోషకర వాతావరణంలో జరగగా, అందరూ కలిసి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీలోజిపల్లిలో రెవెన్యూ వివాదం - విచారణకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్

**- తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికెట్ రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో దేవాలయ ఆస్తికి సంబంధించిన వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో బోయినిపల్లి తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికేట్ నం. బి/234/2026 (31-03-2026)పై గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.సర్టిఫికేట్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సర్పంచ్ అనుముల భాస్కర్ గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.దేవాలయ ఆస్తిపై తప్పుదారి పట్టించే విధంగా సర్టిఫికేట్ జారీ చేసినట్లు ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో మంగళవారం మరోసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు గ్రామస్థులతో జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌ను మరోసారి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. సంబంధిత సర్టిఫికేట్‌పై సమగ్ర విచారణ జరిపి, తప్పులున్నట్లు తేలితే తక్షణమే రద్దు చేసి, బాధ్యులైన తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.గ్రామ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు తాను చివరి వరకు పోరాటం చేస్తానని సర్పంచ్ అనుముల భాస్కర్ స్పష్టం చేశారు.

## సంతోష్ కుమార్‌కు గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు - అభినందనలు తెలిపిన చిందం రమేష్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకుడు,మాజీ ఎంపీ (రాజ్యసభ)జోగినిపల్లి సంతోష్ కుమార్ కు ప్రతిష్టాత్మక "గ్లోబల్ గ్రీన్ ఐకాన్" పురస్కారం లభించడం పట్ల బోయినిపల్లి మండలం,తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరిత హారం కార్యక్రమానికి తోడుగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మొక్కలు నాటిస్తూ పర్యావరణ పరిరక్షణలో సంతోష్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. గత ఎనిమిదేళ్లుగా నిరంతరం పర్యావరణ చైతన్యం కల్పిస్తూ, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మొక్కలు నాటే ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయనకు, బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ఈ నెల 17న ఈ అవార్డు ప్రదానం కావడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోయినిపల్లి మండలం ప్రజల తరఫున సంతోష్ కుమార్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## శీలం విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

**- వేములవాడలో వినూత్న సేవా కార్యక్రమాలు**

**- ఫ్యాన్స్ సేవా స్ఫూర్తి... అల్లు అర్జున్ బర్త్‌డేకు ప్రత్యేక ఆకర్షణ**

**- ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తాం**

**- తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యదర్శి : శీలం విజయ్ యాదవ్**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ప్రముఖ తెలుగు సినీ అగ్ర హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శీలం విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళల్లో గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించేందుకు హెచ్.పీ.వీ. వ్యాక్సిన్ ప్రాధాన్యతపై ప్రత్యేక పోస్టర్‌ను తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఆవిష్కరించారు. 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్.పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా శీలం విజయ్ యాదవ్ మాట్లాడుతూ, "అల్లు అర్జున్ గారి పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవడం మా అభిమానుల బాధ్యతగా భావిస్తున్నాం. ముఖ్యంగా బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడుతూ, ఈ నిర్ణయం తీసుకున్న అల్లు అర్జున్, ఆయన అభిమాన సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బర్త్‌డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ చరణ్, వేములవాడ టౌన్ ఫ్యాన్స్ తిరుపతి, విక్రమ్ యాదవ్, త్రినాథ్, శ్రీపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలి

**కేబుల్ టీవీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో కేబుల్ టివి సి ఈ ఓ లు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కేబుల్ టీవీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 1 గంట నుంచి 4 గంటల వరకు హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ సీఈఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేబుల్ టీవీ సంస్థలకు రాష్ట్ర స్థాయిలో అక్రిడేషన్ కార్డులు పాట జీవో ప్రకారం ఇవ్వాలని కోరారు. నెట్వర్క్ ఉన్న ప్రతి జిల్లాలో కనీసం ఆరు కార్డులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఐ అండ్ పీఆర్ అధికారులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి చానల్స్‌పై సమీక్ష నిర్వహించవచ్చని సూచించారు. కేబుల్ టీవీ సంస్థలకు ప్రభుత్వం తరఫున ప్రకటనలు ఇవ్వాలని, జిల్లాల్లో కేబుల్ టీవీ స్టూడియోలపై ఉన్న నిబంధనలను తొలగించాలని కోరారు. ప్రతి కేబుల్ టీవీకి అసెంబ్లీ పాసులు ఇచ్చేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని, ఆన్లైన్‌లో ఉన్న ప్రతి ఛానల్ నంబర్లను స్టేట్ పబ్లిసిటీ గ్రూపులో చేర్చాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కన్వీనర్స్ బి. నరసింహ చారి,పొదుల్ల వెంకట్, డాక్టర్ మహ్మద్ యాసిఫ్ పాషా, మహేష్ కుమార్ ఉపాధ్యాయ , విద్యాసాగర్, బరిగల శివ ,నరసింహులు,నాగేంద్ర చారి, తదితర కేబుల్ ఛానల్స్ సీఈవో లు పాల్గొన్నారు.

## పేదవాడి కళ నెరవేరింది, గూడు చేరువైంది. పొన్నం

**- సికింద్రబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో క్లాసిక్ గార్డెన్స్ లో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంచార్జి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- పట్టాలు అందుకున్న వారిలో మారేడుపల్లి లోని ఏసీఎస్ నగర్ ,ఓల్డ్ మారేడుపల్లి, సాయి చరణ్ కాలని, కట్టమైసమ్మ సికింద్రాబాద్ లలోని ఈరోజు 155 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలకు నిన్న సాయంత్రం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న అన్ననగర్ చౌరస్తాలో క్లాసిక్ గార్డెన్ లో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులు మీదుగా పట్టాలు పంపిణీ చేశారు.అలాగే మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన,ప్రభుత్వంలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేయడం జరుగుతుంది.నిన్న 155 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు అందజేసిన సికింద్రాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు. పట్టణ ప్రాంతాల్లో చాలా కాలంగా ఎదురు చూసిన వారికి అర్హత కలిగిన వారందరికి రేషన్ కార్డులు పంపిణీ చేశామని, అలాగే పేదల బ్రహ్మాస్త్రం అయిన రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ. రేషన్ కార్డులు మాత్రమే కాకుండా,ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేశామని మంత్రి పొన్నం తెలిపారు. అదిగాక ఇటీవల శాసన సభలో సన్న బియ్యం పంపిణీ ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రితో సహా మంత్రులు,ఎమ్మెల్యేలం అందరం కలిసి అక్కడే భోజనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.సర్కార్ వెల్లడించిన సంక్షేమ పథకాల్లో ఒకటి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు, ఇప్పటి వరకు 300 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్లు ఆదా చేసుకున్న విషయం తెలియజేశారు.16 సంవత్సరాలు పై బడిన ప్రతి మహిళా,మహిళా సంఘంలో సభ్యులు కావాలి. అలాగే వడ్డీలేని రుణాలు పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలిని సూచించారు.మెప్మా అధికారులు ప్రత్యేక డ్రైవ్ తీసుకొని హైదరాబాద్ లో ప్రతి మహిళా మహిళ సంఘంలో సభ్యులుగా చేరేలా చర్యలు తీసుకోవాలి పేర్కొన్నారు. మరో విషయం ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను బస్సు యజమానులను చేస్తూ 600 బస్సులు ఇచ్చిన ఘనత మాదే అన్నారు.హైదరాబాద్ లోని స్లమ్స్ ని డబుల్ బెడ్ రూం లుగా మార్చాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది అన్నారు.కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే ఇల్లు కట్టించేలా చర్యలు తీసుకుంటాం. అందుకు భాజపా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి స్థలం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముందుగా స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు,స్థలం లేని వారికి ఒకే దగ్గర 5-6 అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఇందుకు మూడు




జిల్లాల కలెక్టర్లతో సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేసి కార్యాచరణ ముందుకు తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకుంటామని,ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి కళ ఈరోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి పొన్నం ప్రభాకర్.స్థలాలు ఉన్న వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పంపిణీ చేస్తాం.కంటోన్మెంట్ స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుందాం.ఇళ్లు లేని వారికి ఇల్లు నిర్మిస్తామని నినాదం చేసిన మంత్రి.

**కంటోన్మెంట్ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇళ్ళ పంపిణీలో ఎమ్మెల్యే శ్రీ గణేష్:**

మారేడ్ పల్లి,సిల్వర్ కాంపౌండ్ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి బాలంరాయి లోని క్లాసిక్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ లు మాట్లాడుతూ వారి సొంత స్థలాలను ప్రభుత్వానికి డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం కోసం ఇచ్చి ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పేద ప్రజలకు తమ చేతుల మీదుగా ఇళ్ళను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు.పేద ప్రజలు ఇంటి పట్టాలు అందుకుంటున్న సమయంలో వారి కళ్ళల్లో ఆనందాన్ని చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి తో కంటోన్మెంట్ ప్రాంతంలో ఇళ్ళ నిర్మాణానికి స్థలాల ఇబ్బందిగా ఉందని, కంటోన్మెంట్ బోర్డు,కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి స్థలాలను తీసుకుని ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని కోరడంతో తానే స్వయంగా కంటోన్మెంట్ బోర్డుకు వచ్చి అధికారులతో మాట్లాడుతానని, పార్టీలకతీతంగా అందరం కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలను తీసుకుని ఇళ్ళ నిర్మాణం చేస్తామని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టిలో కూడా ఈ స్థలాల విషయం ఉందని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం,హౌసింగ్ పిడి అశోక్ చక్రవర్తి,తహసీల్దార్ లు మొహమ్మద్ అసదుల్లా ఖాన్, పాండు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ ముదిరాజ్, టిపిసిసి సెక్రటరీ రాజేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ యాదవ్, టిఎమ్మార్పీఎస్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఇటుక గోపి,మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, మాజీ ఛైర్మన్ ముప్పిడి గోపాల్,ముప్పిడి మధుకర్, కమిటీ సభ్యులు శరత్ కుమార్,రాము, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, మాజీ ఛైర్మన్ కదిర్ వన్,మోండా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక,సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ భూముల్లో హైడ్రాకు అడుగుపెట్టే హక్కు లేదు

**న్యాయవాది ముఖీమ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశము**

**పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్ ) బడుగు బలహీనవర్గాల భూములపై కన్నేసిన రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో దోపిడీకి పాల్పడుతుందనిన్యాయవాది ముఖిమ్ అన్నారు. హైడ్రాపై ధ్వజమెత్తిన న్యాయవాది ముఖీమ్ మాకు అనుకూలమైన డిక్రీ ఉందని రెవెన్యూ అధికారులు,హైడ్రా అధికారులు ఐలాపూర్ భూములలో ప్రవేశించే హక్కు లేదన్నారు. ఐలాపూర్ భూముల్లో హైడ్రా అధికారులు తమ వాహనాలతో నిత్యం తిరుగుతూ గ్రామస్తులను ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖీమ్ ఆరోపించారు.కోర్టు పరిధిలో ఉన్న ఐలాపూర్ భూములపై డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన అమీన్ పూర్ రెవెన్యూ అధికారుల చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు. సంవత్సరం క్రితం ఐలాపూర్ రాజగోపాల్ నగర్ పేరుతో నూతనంగా ఏర్పడిన సొసైటీ హైడ్రా అధికారి రంగనాథ్ తో కలిసి ఐలాపూర్ భూములలో భారీ భూకుంభకోణానికి తెరలేపినట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని త్వరలోనే ఆ గుట్టు రట్టు చేస్తామని ముఖీమ్ అన్నారు.ఐలాపూర్ భూముల వ్యవహారంలో రిట్ అప్పీల్ పెండింగ్ ఉందని రిట్ అప్పీల్ ద్వారా హైడ్రా అధికారులు ఐలపూర్ భూముల్లోకి ప్రవేశించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ హైడ్రా అధికారి రంగనాథ్ జోక్యం తగదని హైడ్రా తన నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ హైడ్రాకు భయపడవద్దని న్యాయస్థానాలు మనకు రక్షణ కవచంలా ఉన్నాయని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఐలాపూర్ భూముల రైతుల పక్షాన గళం వినిపించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఐలాపూర్ భూముల వ్యవహారంలో హైడ్రా, రెవెన్యూ అధికారులు నిబంధనలకు అనుగుణంగా సంయమనంతో పనిచేసే విధంగా ఆయా శాఖలను కట్టడి చేయాలని గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేయకుండా కేసులు తుది తీర్పు వచ్చేంతవరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.కోర్టు పరిధిలో లేని వివాదాస్పదం కాని భూముల వ్యవహారంలోకి హైడ్రా, రెవెన్యూ, రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకోవద్దని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి,సూచన చేశారు. రైతులకు ఉండే చట్టబద్ధమైన హక్కులను హైడ్రా కాలరాయొద్దని ఆ భూములలో వ్యవసాయం, నిర్మాణాలు చేసుకునే హక్కులు వారికి ఉంటాయని ప్రభుత్వాన్ని ఉద్దేశించి రైతుల తరఫున హితవు పలికారు. హైడ్రా పరిధిని ప్రశ్నిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థ పని చేస్తుందా లేదా అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని కోరారు. హైడ్రా తన పరిధి మించి వ్యవహరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో దానిని అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలో ఉన్నదని అన్నారు. హైడ్రా తన పరిధిని విస్మరించి వ్యవహరించదానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నంటి ఉన్నదని వినిపిస్తున్న ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకతను నిరూపించుకునే అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మందకృష్ణ మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐలాపూర్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) మన నియోజకవర్గంలోని రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధిపై ఈరోజు వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,సాగు నీటి లభ్యత, మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించాము. చేశారు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి. రాబోయే కాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో అందేలా చూడాలని ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వారికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు అన్నదాత సుఖీభవ అన్న సంకల్పంతో, ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాము. మన నియోజకవర్గ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావడమే నా ప్రధాన ప్రాధాన్యత. అంటూ వాళ్లతో సమావేశం నిర్వహించారు.

## గణితశాస్త్రంలో పప్పుల అశోక్ కు పీహెచ్.డీ



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్ ) హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్– ముఖ్యంగా ఫ్రేమ్ వర్క్–ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్నా క్యాంటీన్ లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి (ప్రశ్న న్యూస్) అన్నా క్యాంటీన్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం



మధ్యాహ్నం పరిశీలించారు. క్యాంటీన్లలో ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, పరిసరాల శుభ్రత ఎలా ఉందని నిర్వాహక సిబ్బందిని, పేదలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు. మొదటగా స్విమ్స్ ఎదురుగా ఉన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం ఆర్సీ రోడ్డు లోని క్యాంటీన్ ను పరిశీలించి అందరితో పాటు కలిసి భోజనం చేశారు. అన్నం ఇంకొంచెం ఎక్కువ ఉడికితే బాగుంటుందని, సాంబారు మరికొంత రుచికరంగా ఉంటే బాగుంటుందని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ప్రజలు తీసుకొచ్చిన అంశాలని వెంటనే సరిదిద్దుకోవాలని నిర్వాహకులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. పేదవాడికి రూ.5 కే కడుపు నిండా మూడు పూటల మంచి భోజనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకే దక్కుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ ఈ శ్యాంసుందర్, ఈఈ లు తులసి కుమార్, గోమతి, డిఈ లలిత, ఎన్డీఏ నాయకులు, సీకే రేవతి, మహబూబ్ భాషా, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్సిపికి లేదు

**రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు: గుంటుపల్లి శ్రీదేవి**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) మహిళల గౌరవం, భద్రత, ఆత్మగౌరవం వంటి విలువల విషయంలో వైఎస్ఆర్సిపి చాలా కాలం క్రితమే తన నైతిక హక్కును కోల్పోయిందని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఘాటుగా విమర్శించారు. మహిళలను కవచంగా పెట్టుకుని రాజకీయ డ్రామాలు ఆడటం వైఎస్ఆర్సిపి నాయకుల నిత్యకృత్యంగా మారిందని ఆమె మండిపడ్డారు. నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, గతంలో జరిగిన అవమానాలపై ఎందుకు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు ఈ ద్వంద్వ రాజకీయాలు, నాటకాలు మానుకుని ప్రజాస్వామ్య విలువలను గౌరవించేలా ప్రవర్తించకపోతే, ప్రజలే తగిన సమాధానం ఇచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుంటుపల్లి శ్రీదేవి చౌదరి కఠినంగా హెచ్చరించారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు విన్న

**– హోంమంత్రి వంగలపూడి అనిత**

**రాష్ట్ర నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన బాధితులు**

**ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, ఓపిగ్గా సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి.**

**అక్కడిక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు తక్షణ పరిష్కారం చూపిన అనిత**

**గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'గ్రీవెన్స్ సెల్' కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆమె వినతులను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి హోంమంత్రి అక్కడికక్కడే స్పందించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలపై సంబంధిత జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, బాధితులు మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు, వేధింపులకు గురైన బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. పలువురు సామాన్యులు తమ భూములను కబ్జా చేశారని, పోలీసుల సహాయం అందడం లేదని మొరపెట్టుకున్నారు. మహిళలపై జరుగుతున్న అక్రమాలు, వేధింపులపై ఫిర్యాదులు రాగా మహిళా భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి హామీ ఇచ్చారు.

## గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధితో శ్రీవాస్ నుపూర్ వినియోగదారులకు అసౌకర్యం కలిగించద్దు

**వినియోగదారులకు గ్యాస్ ను ఇంటి కి డోర్ డెలివరీ చేయాలి**

**రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ శ్రీవాస్ నుపూర్**



తాడేపల్లి (ప్రశ్న న్యూస్) బాలాజీ గ్యాస్ కంపెనీని రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ శ్రీవాస్ నుపూర్ మంగళవారం తనిఖీ చేశారు.కంపెనీకి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ముందుగా బుక్ చేసుకున్న వారికి, తొలి ప్రాధాన్యత ఇవ్వాలని,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.అలాగే గ్యాస్ సిలిండర్లను, గోడౌన్ వద్ద ఇవ్వొద్దని, ఇంటికి డోర్ డెలివరీ చేయాలని,నిర్లక్ష్యం వహిస్తే గ్యాస్ ఏజెన్సీ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా సివిల్ సప్లయిస్ అధికారిణి కోమలి పద్మ, సి.ఎస్.డిటి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చి చూపిస్తా: మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (ప్రశ్న న్యూస్) సంక్షేమం, అభివృద్ధిలో మచిలీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరు నియోజకవర్గంలోని 34 గ్రామ పంచాయతీలు, 50 డివిజన్లలో ప్రతి రోజు పర్యటించేలా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్లపాలెం, పిల్లారిశెట్టిపాలెం, పోతిరెడ్డిపాలెం, శ్రీనివాస నగర్లో పర్యటించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలతో మమేకమై వారితో కాసేపు సరదాగా గడిపారు.గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు,డ్రైనేజీ సమస్యల గురించి తెలుసుకున్నారు. సెంటు పట్టాలో ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వ్యవసాయ కాలువల్లో పూడిక తొలగించాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని విన్నవించడంతో అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికి వదిలేశారు. కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్ , గోపు సత్యన్నారాయణ , కుంచె దుర్గాప్రసాద్ , గంగాధర్ , మధు , ఆలపాటి రమేష్ గారు, గ్రామ పార్టీ నాయకులు విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ వేదికగా "సంసద్ 2026 జాతీయ యువ పార్లమెంట్"లో

**తెలంగాణ యువ నేతకు అరుదైన అవకాశం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏప్రిల్ 9–10: దేశ రాజధాని న్యూఢిల్లీ లో నిర్వహిస్తున్న "సంసద్ 2026 – జాతీయ యువ పార్లమెంట్" కార్యక్రమంలో తెలంగాణకు చెందిన యువ నాయకుడు శివంత్ రెడ్డి కీలక బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్‌గా ఉన్న శివంత్ రెడ్డి, ఈ వేదికపై రాజ్యసభలో వేమ్ నరేందర్ రెడ్డి పోర్ట్‌ఫోలియోను ప్రతినిధ్యం వ వి ా ం చ ్ న ు ం డ ్ ట ం గర్వకారణంగా భావిస్తున్నారు. సౌత్ ఇండియా నుంచి ఏకైక ప్రతినిధిగా ఎంపిక కావడం విశేషం కాగా, రాజ్యసభ వేదికపై బాధ్యతలు చేపట్టడం ద్వారా శివంత్ రెడ్డి జాతీయ స్థాయిలో తెలంగాణ యువత స్వరాన్ని వినిపించనున్నారు. ఈ సందర్భంగా యువ పార్లమెంట్ వేదిక కేవలం చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తే, బాధ్యతను డిమాండ్ చేసే వేదికగా నిలవనుంది. ప్రస్తుతం దేశంలో యువత సమస్యలు పట్టించుకోకపోవడం, రాష్ట్రాల హక్కులను తగ్గించే ప్రయత్నాలు, ప్రజాస్వామ్య విలువలు బలహీనపడుతున్నాయన్న విమర్శల మధ్య ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో శివంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలపై కఠిన ప్రశ్నలు సంధించేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ వర్గాలు ఈ అవకాశాన్ని రాష్ట్రానికి గర్వకారణంగా పేర్కొంటూ, యువత మౌనం కాదని, సమాధానం కోరే శక్తిగా ఎదుగుతున్నదని అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా యువత రాజకీయ చైతన్యానికి కొత్త దిశ లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## వాణిజ్య విలువలతో అహోం



వివేక్ మిశ్రా, శృతిక జంటగా రూపొందనున్న సినిమా 'అహోం'. ప్రసాద్‌రాజు దర్శకుడు. దశరథ్ నిర్మాత. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నిర్మితమవుతున్న ఈ పానిండియా చిత్రం ప్రారంభోత్సవం మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. నిర్మాత కె.ఎస్.రామారావు, దర్శకుడు వి.వి.వినాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. వాణిజ్య విలువలతో కూడిన తాజా కథతో ఈ సినిమా రూపొందనున్నదని, దర్శకుడు ప్రసాద్‌రాజు అద్భుతమైన కథను రాసుకున్నారని నిర్మాత దశరథ్ చెప్పారు. అజయ్ ఘోష్, శాండీ, కోటకొండ కృష్ణ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వెంకట్ ఆనెం, సంగీతం: వివేక్–పునీత్, నిర్మాణం: ఈగల్ ఐ స్టూడియో ఇంటర్నేషనల్.

## నేను ముందే చూశాను.. మీకు తెలీదు

### ట్రోలర్లకు దీపిక ఘాటు సమాధానం

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సినిమా సృష్టిస్తున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఈ చిత్రం ఏకంగా రూ. 1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, భర్త రణ్‌వీర్ సింగ్ సాధించిన ఈ భారీ విజయంపై దీపికా పదుకొణె ఎందుకు స్పందించడం లేదని గత కొన్ని రోజులుగా ట్రోల్స్ వస్తున్నాయి. తాజాగా ఈ విమర్శలపై దీపిక తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. దీపిక తన భర్త సినిమా ఎందుకు చూడటం లేదు? ఆ సినిమా గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అనే పోస్ట్‌పై ఆమె స్పందించారు. "మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలియదు. ఇప్పుడు చెప్పండి.. ఎవరు ఎవరిని విమర్శించాలి?" అంటూ వ్యంగ్యంగా రిప్లై ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్‌ల ఆధారంగా ప్రేమనో, మద్దతునో కొలవలేమని ఆమె ఈ రిప్లై ద్వారా స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడంలేదు అనుకోవడం సరికాదని అన్నారు. మరోవైపు, ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా వంటి స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. విడుదలైన రోజు నుండి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తూనే ఉంది.



## హీరో విజయ్ పై ఐశ్వర్య రాజేశ్ ప్రశంసలు

దక్షిణాదిలో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య రాజేశ్... తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తరుణంలో ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ ఐశ్వర్య చేసిన ఈ కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. విజయ్ ఎప్పుడూ ఇతరుల గురించి తప్పుగా మాట్లాడరని, తన పని తాను చేసుకుంటూ వెళతారని ఐశ్వర్య తెలిపారు. బయట ఎంతమంది విమర్శలు చేసినా, నెగెటివ్‌గా మాట్లాడినా ఆయన అవేమీ పట్టించుకోకుండా తన లక్ష్యం వైపు సాగిపోతారని ఆమె పేర్కొన్నారు. ఈ లక్షణమే ఆయనను అందరికంటే ప్రత్యేకం చేస్తుందని అభిప్రాయపడ్డారు. "విజయ్ సార్‌కు తన అభిమానులే ప్రపంచం. వారిని ఎలా సంతోషపెట్టాలో ఆయనకు బాగా తెలుసు" అని ఐశ్వర్య కొనియాడారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా తన వారి కోసం ఆయన నిలబడతారని, నేటి యువతకు ఆయన ఒక గొప్ప రోల్ మోడల్ అని ఆమె ప్రశంసించారు. సినిమాల విషయానికి వస్తే... ఆమధ్య వెంకటేశ్ సరసన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ఐశ్వర్య భారీ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం తిరువీర్‌తో కలిసి 'ఓ సుకుమారి' అనే చిత్రంలో నటిస్తూనే, మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.



## ఇకపై సింగిల్‌గానే ఉంటా!



ప్రేమ, పెళ్లి విషయాల్లో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తుంటుంది అగ్ర కథానాయిక శృతిహాసన్. గతంలో డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో సుదీర్ఘ ప్రేమాయణం నడిపిందీ భామ. వారిద్దరూ పెళ్లిపీటలెక్కబోతున్నారనే వార్తలు కూడా వచ్చాయి. అయితే అనంతర పరిణామాల్లో ఈ జంట విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నటనపై దృష్టి పెట్టింది శృతిహాసన్. సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నది. తాజా ఇంటర్వ్యూలో ఆమె తన బ్రేకప్ స్టోరీని పంచుకుంది. తాను ఇప్పటివరకు ఆరుసార్లు విఫల ప్రేమ అనుభవాల్ని చవిచూశానని, వాటివల్ల మానసిక సంఘర్షణకు లోనయ్యానని చెప్పింది. ప్రస్తుతం సినిమాలే ప్రపంచంగా ప్రశాంత జీవితం గడుపుతున్నానని, ఇక మీదట తాను ఒంటరిగానే ఉంటానని శృతిహాసన్ తెలిపింది. ప్రస్తుతం ఆమె మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## కుమారస్వామి కథతో ప్రశాంత్‌వర్మ సినిమా



షణ్ముఖ పురాణంపై టాలీవుడ్ దర్శకుల కన్ను పడింది. ఇప్పటికే కుమారస్వామి కథతో త్రివిక్రమ్ ఓ సినిమా చేయనున్నట్టు నిర్మాత సూర్యదేవర నాగవంశీ మీడియా సాక్షిగా వెల్లడించారు. మరో దర్శకుడు కిశోర్ తిరుమల కూడా షణ్ముఖ పురాణంలోని కీలక ఘట్టం ఆధారంగా సినిమా చేయనున్నట్టు వార్తలొచ్చాయి. ఈ క్రమంలోనే మరో దర్శకుడు ప్రశాంత్‌వర్మ కూడా కుమారస్వామి కథపై మక్కువ చూపిస్తున్నారు. ఇటీవలే షణ్ముఖ పురాణంలోని ఓ కథను ప్రశాంత్‌వర్మకు నటుడు సముద్రఖని వినిపించారట. కథ నచ్చడంతో దాన్ని తన ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ ద్వారా సెల్యులాయిడ్‌పైకి తెచ్చేందుకు ప్రశాంత్‌వర్మ సన్నాహాలు చేస్తున్నారని వినికిడి. సముద్రఖని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారట. ప్రస్తుతం ప్రశాంత్‌వర్మ 'జై హనుమాన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లోనే 'మహాకాళి' సినిమా కూడా రూపొందుతున్నది. మొత్తంగా పురాణ కథలు, పాత్రలతో సినిమాలు చేస్తూ బిజీబిజీగా ఉన్నారు ప్రశాంత్‌వర్మ.


## వాటికి దూరంగా ఉండండి

### - యువతకు రజనీకాంత్ కీలక సూచన



సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు. సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.

## భక్తి, యాక్షన్ మేళవింపుగా కనకదుర్గ




అల్లరి నరేశ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'కనకదుర్గ'. కాజల్ చౌదరి కథానాయిక. ప్రదీప్ మద్దాలి దర్శకుడు. సమీర్ నాయర్, దీపక్ సెహగల్, అజిత్ ఠాకూర్, బీవీఎస్ రవి నిర్మాతలు. పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ ఇవ్వగా, చిరంజీవి సతీమణి సురేఖ కొణిదెల కెమెరా స్విచాన్ చేశారు. స్వప్నదత్ గౌరవ దర్శకత్వం వహించారు. అగ్ర నిర్మాత శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి స్క్రిప్ట్‌ని దర్శక, నిర్మాతలకు అందించారు. వీరితోపాటు హరీశ్‌శంకర్, మిక్కిలినేని సుధాకర్, కోన వెంకట్, ప్రశాంత్‌వర్మ మధుర శ్రీధర్, సుప్రియ, విద్యా కొప్పినీడు, పద్మ కస్తూరి రంగన్, అనురాధ గూడూరు, దివ్య విజయ్, హన్షితరెడ్డి, జాన్వీ నారంగ్, స్రవంతి చౌక్కారపు, వైఘారెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. 'కనకదుర్గ' సినిమా నాకెంతో ప్రత్యేకం. ఆ తల్లిపై ఉన్న భక్తి కూడా అందుకు ఓ కారణం. ఇది భక్తిరసాత్మక చిత్రం మాత్రమే కాదు. అన్ని శక్తులకూ ఆదిమూలమైన మహాశక్తి ప్రభావం సకలచరాచర సృష్టిపై ఎలా ఉందో తెలిపే కథ ఇది' అని దర్శకుడు ప్రదీప్ మద్దాలి తెలిపారు. సుబ్బరాజు కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కథ: బీవీఎస్ రవి, సమర్పణ: అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాణం: టెంపుల్ టౌన్ పిక్చర్స్.

## 'పంజా' నుంచే శేష్‌ను గమనిస్తున్నా: వెంకటేశ్



అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం 'డెకాయిట్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విక్టరీ వెంకటేశ్, చిత్ర బృందంపై ప్రశంసలు కురిపిస్తూ సినిమా విజయంపై ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ, అడివి శేష్‌ను తాను 'పంజా' సినిమా సమయం నుంచే గమనిస్తున్నానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "పంజాలో శేష్‌ను చూసినప్పుడే అతను భవిష్యత్తులో మంచి నటుడు అవుతాడని నాకు అనిపించింది. ప్రతి సినిమాతో తనను తాను నిరూపించుకుంటూ ఎదుగుతున్నందుకు సంతోషంగా ఉంది" అని వెంకటేశ్ అన్నారు. 'డెకాయిట్' కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి మాట్లాడుతూ, ఆమె ముఖంలో అద్భుతమైన హావభావాలు పండుతాయని, ఆమె నటన ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని కొనియాడారు. ఎంతో ప్యాషన్‌తో, క్రమశిక్షణతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత సుప్రియ యార్లగడ్డను వెంకటేశ్ ప్రత్యేకంగా అభినందించారు. తాను ఈ వేడుకకు సుప్రియతో పాటు తనకు ఇష్టమైన సురేంద్ర మామయ్య కోసం వచ్చానని చెప్పడం అందరినీ ఆకట్టుకుంది.

## ప్రతిరోజు యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రంగారెడ్డి జిల్లా కొత్తపేట ప్రభుత్వ హైస్కూల్‌లో ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహించారు. పతాంజలి సీనియర్ యోగా ప్రచారకుడు అల్లే సత్తయ్య ఆధ్వర్యంలో



సుమారు 200 మంది విద్యార్థులకు ధ్యానం, ప్రాణాయామం, వివిధ ఆసనాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన వివరించారు. సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి స్పందనను రాబట్టింది. యోగా సాధనతో ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని యోగ గురు సత్తయ్య పేర్కొన్నారు.

# హైదరాబాద్ వన్ ఎన్నికల్లో గందరగోళం

## బైలా ఉల్లంఘనలపై కీర్తి సంతోష్ రాజ్ ఫైర్

- భట్రాజు సంఘంలో కొత్త వివాదం - పరిశీలకుడు లేకుండా ఎన్నికలా
- స్థానికులను పక్కన పెట్టారా - అంబర్‌పేట్ గ్రూప్ మెసేజ్‌తోనే ఎన్నికలా
- బైలా నిబంధనలు ఎక్కడ - పారదర్శకత ఎక్కడ? మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్"
- హైదరాబాద్ వన్‌లో సభ్యులే లేరా.? కీర్తి సంతోష్ రాజ్ ఘాటు ప్రశ్న
- ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు..సంఘ పెద్దల జోక్యం అవసరం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ వన్ భట్రాజు సంఘం అధ్యక్ష ఎన్నికలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, బైలా నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త కీర్తి సంతోష్ రాజ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై అనేక కీలక ప్రశ్నలు లేవనెత్తుతూ సంఘం పెద్దలు, సభ్యులు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన కోరుతున్నారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా భట్రాజు సంఘానికి చెందిన సభ్యుడిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ఎలా నియమించారనే ప్రశ్న ప్రధానంగా నిలిచింది. సాధారణంగా ఏ జిల్లా అధ్యక్షుడిని ఆ జిల్లాలోని సభ్యులే ఎన్నుకుంటారు. అలాంటప్పుడు ఇతర జిల్లాకు చెందిన వ్యక్తిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ప్రకటించడం ఏ విధంగా సమంజసం అవుతుందని కీర్తి సంతోష్ రాజ్ ప్రశ్నించారు.ఇంకా, హైదరాబాద్ వన్ పరిధిలోనే భట్రాజు కులానికి చెందిన అర్హులైన సభ్యులు లేరా? అనే సందేహాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. స్థానిక సభ్యులను పక్కన పెట్టి ఇతర జిల్లాలో నివసించే వ్యక్తిని ఎంపిక చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ఆయన నిలదీశారు.ఎన్నికల ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన అంశమైన ఎన్నికల పరిశీలకుడి లేకుండా ఎన్నికలు నిర్వహించడంపై కూడా ఆయన మండిపడ్డారు. ప్రతి జిల్లా ఎన్నికల్లో పరిశీలకుడు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, హైదరాబాద్ వన్ లో అలాంటి విధానం ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. ఇదే విధంగా ఇతర జిల్లాల్లో కూడా పరిశీలకులు లేకుండానే ఎన్నికలు నిర్వహించారా? అనే అంశాన్ని స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, ఎన్నికల సమాచారం హైదరాబాద్ వన్ లో నివాసముంటున్న సభ్యులకు తెలియజేయకుండా కేవలం అంబర్‌పేట్ గ్రూప్‌లో సందేశం పెట్టి ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. సంఘానికి చెందిన ప్రతి సభ్యునికి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుల పై ఉందని పేర్కొన్నారు.సంఘ బైలాల ప్రకారం, ఆయా జిల్లాల్లో నివసించే సభ్యులనే ఆ జిల్లాలో పదవులకు ఎన్నుకోవాలని నిబంధనలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించాలని కీర్తి సంతోష్ రాజ్ కోరుతున్నారు. ఇతర జిల్లాకు చెందిన వ్యక్తిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ప్రకటించడం బైలా ఉల్లంఘన కాదా అనే అంశంపై సంఘ పెద్దలు తక్షణమే స్పందించాలని, లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.ఈ నేపథ్యంలో,



హైదరాబాద్ వన్ లో పారదర్శకంగా, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటే ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదం భట్రాజు సంఘంలో కొత్త చర్చకు దారితీస్తుండగా, సంఘ పెద్దలు తీసుకునే నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది.

## అక్రమ ఇసుక డంపింగ్ పై పోలీస్, రెవిన్యూ అధికారులు ఉక్కుపాదం...!

**అక్రమంగా ఇసుక డంపింగ్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు 45 ట్రాక్టర్ల ఇసుక సీజ్**

**ఎస్సై మోయినోద్దీన్, ఆర్ ఐ శ్రీవిద్య**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపింగ్ ను అకస్మాత్తుగా నమ్మి దాగిన సమాచారంతో రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది దాడి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసిన లేదా డంపింగ్ చేసిన ప్రభుత్వ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు బుధవారం నాడు కిష్టాపూర్ గ్రామంలో నమ్మి దగిన సమాచారంతో సుమారు 45 ట్రిప్పుల అక్రమ ఇసుక సరేనా పత్రాలు లేనిచో డంపింగ్ చేసిన ఇసుకను అధికారులు గుర్తించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను సీజ్ చేసి ముగ్గు వేశారు తదుపరి కొల్చారం తాసిల్దార్ ఆదేశాల మేరకు అక్రమంగా నిల్వచేసిన డంపింగ్ ఇసుకను 10:04:2026 నాడు 45 ట్రిప్పుల ఇసుక ప్రభుత్వం ధర 1,12,500 రూపాయలు నిర్ణయించడం జరిగింది ఈ బహిరంగ వేలంపాట కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో వేలం పాట వేస్తామని కొల్చారం తాసిల్దార్ ఒక ప్రకటన తెలిపారు ఈ ఇసుక వేలం పాటలు పాల్గొన్న వాళ్లు డి డి రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి కొల్చారం సబ్ ఇన్స్పెక్టర్ మొయినోద్దీన్, కోరారు ఈ కార్యక్రమంలో కుల్చారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీవిద్య కిష్టాపూర్ గ్రామపంచాయతీ అధికారి నస్రీన్, పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ అధికారి రవి, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పక్కగా ఇండ్ల గణన బ్లాక్ తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) పక్కగా ఇండ్ల గణన బ్లాక్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జనగణన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జనగణలో భాగంగా పక్కాగా ఇండ్ల గణనా బ్లాకులు తయారు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో 9 మంది అధికారులు టీం గా ఏర్పడి క్లస్టర్ లో జరుగుతున్న గణనలో పలు సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు. జనాభా, గ్రామ ,మండల, పట్టణ ,సరిహద్దుల పై పలు సూచనలు చేస్తారని తెలిపారు.టీం సభ్యులు, జనాభా గణాంక అధికారులు సమన్వయంతో ఇండ్ల గణన బ్లాక్ లిస్టు పక్కగా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈడియం సందీప్, తాహాసిల్దారులు, గణాంక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్థాయిలో సంతోష్ కుమార్‌కు గౌరవం

**- గ్రీన్ ఐకాన్ అవార్డు పట్ల రవీందర్ గౌడ్ హర్షం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ కు "గ్లోబల్ గ్రీన్ ఐకాన్" ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దం రవీందర్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు.సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మొక్కలు నాటించడం, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విశేష ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆయన చూపుతున్న నిబద్ధతకు ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ గౌరవం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ వేదికపై మరింతగా పెంచిందని, యువతకు ఇది స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ అవార్డును ఏప్రిల్ 17న లండన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ప్రదానం చేయనున్నారని,భవిష్యత్తులో కూడా సంతోష్ కుమార్ మరిన్ని పర్యావరణ కార్యక్రమాలను చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆసుపత్రి పనులు తొందరగా పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**



ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఆసుపత్రి పనులు తొందరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్పల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముపై పడకల ఆసుపత్రి గా ఉండే దానిని ఇప్పుడు వంద పడకల ఆసుపత్రికి పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్డేట్ చేసిన విషయం మీకు తెలిసింది. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంఆర్ఓ శాంత, ఆర్ఐ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి అభివృద్ధికి మరిన్ని నిధులు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సత్యం**

**- బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్ : కల్లెపల్లి చంద్రయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిన నేపథ్యంలో, మిగిలిన ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు గ్రామంలో పలు మౌళిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య కోరారు.ఈ మేరకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు చంద్రయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతికం చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు.మండల సర్పంచులు, మండల అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంగళవారం కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి**

చైర్మన్‌గా కత్తరపాక రవీందర్, వైస్ చైర్మన్‌గా గుంటి శంకర్, సభ నిర్వాహకుడిగా బొడ్డు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా పెగ్గర్ల శేఖర్, సంయుక్త కార్యదర్శిగా గుడ్ల శ్రీనివాస్, కార్యక్రమ నిర్వాహకుడిగా అక్కనపల్లి కర్ణాకర్, క్యాషియర్‌గా తొంటి మధుకర్ ఎంపికయ్యారు.కమిటీ ఆర్గనైజర్లుగా కన్నం రాజు, బత్తిని కమలాకర్, కన్నం సాగర్,అల్వాల అజయ్, ఎడపల్లి అంజయ్యలను నియమించారు. అడ్వైజర్లుగా దాసరి సుధాకర్, కొంకటి రమేష్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటేలా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## ముత్యం ప్రవీణ్ కుమార్ మరణం తీరని లోటు.

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం గ్రామానికి వచ్చి ముత్యం ప్రవీణ్ ను నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యం ప్రవీణ్ లాంటి మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని, నాకు అత్యంత సన్నితుడైన ముత్యం ప్రవీణ్ మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. అందరితో కలిసిమెలసీగా ఉండే ముత్యం ప్రవీణ్ ఆయన మరణం కొల్చారం మండలం వివిధ పార్టీల నాయకులు జీర్ణించక లేక పోతున్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్ గుప్తా, యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, సీతారాం తండా మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, కొల్చారం మాజీ సర్పంచ్ గౌరీ శంకర్, సంతోష్ కుమార్, కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ముత్యం ప్రవీణ్ కు ఘనంగా నివాళులర్పించారు.



## బోయినిపల్లి రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**- విద్యుత్ సమస్యలపై స్పందనకు అధికారులు సిద్ధం**

**- విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- బోయినిపల్లి సెస్ ఏ.ఈ :ప్రశాంత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక హాల్‌లో ఏప్రిల్ 10, 2026 శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్ -శ్రీశ్రీ) నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని టీజీఎన్ పీడీసీఎల్ - సెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ భిక్షపతి,వేములవాడ డివిజన్ డీఈ వెంకట రమణ తెలిపారు.వేములవాడ అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని బోయినిపల్లి, కోనరావుపేట,వేములవాడ అర్బన్ ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ వేదికకు హాజరై తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలని అధికారులు సూచించారు.ఈ వేదికలో సీజీఆర్ఎఫ్ -×× చైర్‌పర్సన్ ఏ. నారాయణ, మెంబర్ టెక్నికల్ ఎస్. రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ సత్యనారాయణ, నాల్గవ సభ్యుడు ఎం. రాజా గౌడ్ తదితరులు పాల్గొననున్నట్లు, ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అధికసంఖ్యలో హాజరై, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని బోయినిపల్లి సెస్ ఏఈ ప్రశాంత్ తెలిపారు.

# అక్రమ రేషన్ బియ్యం గోదాం పై
# టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

- పత్రిక, ఛానల్ లో వచ్చిన అడ్రస్ ల ఆధారంగా దాడులు
- 500పై క్వింటాళ్ల భారీగా రేషన్ బియ్యం పట్టివేత
- అక్రమ రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- శేష సాయి రైస్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు ప్రేమ్ కుమార్, నరేష్ గా గుర్తింపు
- ప్రభుత్వ పథకాలపై గట్టి నిఘా వ్యవస్థ పని చేస్తుంది జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత







ప్రజాప్రశ్న

మామూళ్లు కొట్టు, అక్రమ బియ్యం దందా పెట్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇటీవల కొన్ని పత్రికల ద్వారా ఈ అక్రమ రేషన్ బియ్యం దందా వెలుగులోకి వస్తుండడంతో సివిల్ సప్లై ఉన్నత అధికారులు పోలీసు ఉన్నత అధికారులు గట్టినిగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మంగళపల్లి (బొంగులూరు గేట్) వద్ద షెడ్డులో భారీ స్థాయిలో రేషన్ బియ్యం అక్రమ దంపు పై అధికారులు దాడులు చేశారు. నిర్వాహకుడు ప్రేమ్ కుమార్, మేనేజర్ నరేష్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు దినపత్రిక, ఛానల్ లలో అక్రమ రేషన్ బియ్యం మాఫియా పై వస్తున్న వరుస కథలతో రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పందించి ప్రత్యేక "టాస్క్ ఫోర్స్ టీం" లు ఏర్పాటు చేసి దాడులు నిర్వహిచారు. సివిల్ సప్లై అధికారులు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం నవభూమి, ప్రజాప్రశ్న దినపత్రికతో పాటు చానల్ లో మంగళపల్లి (బొంగులూరు) గేటు వద్ద భారీ అక్రమ రేషన్ బియ్యం గోదాం పై వచ్చిన కథనాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి 3000 క్వింటాళ్ల బియ్యం పట్టివేత భారీ స్థాయిలో రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నామని జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడ అక్రమ రేషన్ బియ్యం అమ్మిన తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులలో వాహనం ఏపీ 20 డబ్ల్యు 9468. టీఎస్ 08 యు బి 5124. ఆటో ట్రాలీ టీ టీజీ 15 టిఆర్ 6337. బియ్యం బస్తాలు గన్ని బ్యాగులు 58, ప్లాస్టిక్ బ్యాగులు957 దాదాపు 500 పై క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఓనర్ నరసింహారెడ్డి, కళ్యాణి ఇండస్ట్రీస్ పేరుతో ఉందని అయితే శేష సాయి రైస్ ఇండస్ట్రీస్ పేరుతో ప్రేమ్ కుమార్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ ఓఆర్ఆర్ చుట్టుపక్కల భారీ స్థాయిలో అక్రమ రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నట్టు తమ దృష్టికి వస్తుందని వాటిపై కూడా త్వరలో దాడులు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత రేషన్ బియ్యం అక్రమ రవాణాపై "ప్రజా ప్రశ్న, నవ భూమి" దినపత్రిక, ఛానల్ లో వస్తున్న కథనాలపై ప్రజలు అభినందిస్తున్నారు. ఈ దాడులలో శశిధర్, వెంకటేశం, పందరి, సాంబశివరావు, వనజాత, రామకృష్ణ, నరసింహారెడ్డి, మహేశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "లక్ష కోట్టు లైసెన్స్ పట్టు"
# అగ్రికల్చర్ ఆఫీసర్:గోవర్ధన్

- పచ్చని చెట్ల మధ్యలో కలుపు మొక్కలు,వ్యవసాయ క్షేత్రంలో వెలసిన లంచ్ బాక్సులు
- అగ్రికల్చర్ యూనివర్సిటీలో రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డ అసోసియేట్ డీన్:గోవర్ధన్
- ఏసిబి అధికారుల వలలో చిక్కిన చెప,"సీడ్ లైసెన్స్"
- అప్రోల్ కోసం "1:25"లక్ష్యం, లక్షతో దొరికి పోయిన అధికారి
- ఏక కాలంలో గోవర్ధన్ ఇంట్లో, ఆఫీసులో సోదాలు, ఏసిబి డీఎస్పీ గంగసాని శ్రీధర్ సమక్షంలో రైడ్స్





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏసిబి సోదాలు. ఇక్కడ అక్కడ తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ అమాయకులను టార్గెట్ చేస్తున్న కన్నింగ్ అధికారులు? చట్ట ప్రకారం వ్యాపారం చేద్దాం అనుకుంటే ముందుగా అధికారులే స్పీడ్ బ్రేకులు వేయడం నిజంగా శోచనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రతి వృత్తిలో కొనసాగుతున్నలంచం లేనిది అడుగు ముందుకు వేయ్యలేని పరిస్థితి నెలకొంది.డిగ్రీలు పూర్తి చేసి తల్లిదండ్రులు ఇచ్చిన వారసత్వపు చిరాస్థిని బంగారు భవిష్యత్తు కోసం విక్రయించి వ్యాపారం చేద్దాం అనుకుంటే ప్రతి చోటా ముందుగా దర్శనమిచ్చేది కేవలం "లంచం".అది లేనిది ఏ పని చేయలేని స్థితిలో అధికారులు వ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలో నిన్న మంగళవారం సీడ్ కంపనీ లైసెన్స్ కోసం లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ గోవర్ధన్ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు.వివరాల్లోకి వెళ్తే.. 2025 మార్చిలో ఓ వ్యక్తి సీడ్ కంపనీ లైసెన్స్ కోసం అర్జీ పెట్టుకున్నారు. అయితే నెలలు గడుస్తున్నా లైసెన్స్ రాకపోవడంతో,రాజేంద్రనగర్ అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్ ను ఆశ్రయించి తన విషయాన్ని వెల్లడించారు.తనకున్న పరిచయాలతో సీడ్ కార్పోరేషన్ లో మాట్లాడి లైసెన్స్ ఇప్పిస్తానని గోవర్ధన్ సదరు వ్యక్తి కి తెలిపారు.అలాగే దీనికి పర్యావసంగా 1.25 రూ/(లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చేసేది ఏమీ లేక అతని డిమాండ్ ని ఒప్పుకుంటూ మొదటగా 25 వేలు ఇవ్వడంతో సీడ్ కంపనీ పెట్టేందుకు లైసెన్స్ ఆన్ లైన్లో అప్రూవల్ అయింది.మిగతా లక్ష రూపాయల కోసం సదరు బాధితున్న వేధించడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.తన ఛాంబర్ లో లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. అలాగే ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీడ్ కార్పోరేషన్ లో సైతం సోదాలు కొనసాగుతున్నాయని, బషీర్బాగ్ లోని అగ్రికల్చర్ కమిషన్ కార్యాలయంలో కూడ కొనసాగుతున్న ఏసీబీ దాడులు.కార్పోరేషన్ లోని అధికారుల పాత్ర పై విచారణ జరుగుతోందన్నారు.మరో విషయం ఏమిటంటే ఏక కాలంలో డీన్ గోవర్ధన్ ఇంట్లో కూడా అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని శ్రీధర్ పేర్కొన్నారు.

### శంషాబాద్ విమానాశ్రయంలో ఏసిబి దాడులు..

ఏసీబీ వలకు చిక్కిన శంషాబాద్ విమానాశ్రయం అవుట్ పోస్ట్ సీఐతో పాటు మరో ఎస్సై.ఓ పాస్పోర్ట్ ఎంక్వయిరీ కేసులో డబ్బులు డిమాండ్ చేసిన పోలీస్ అధికారులు.పోలీసులను ఆశ్రయించిన బాధితుడు. వీరి ఆటలు కట్టిపెట్టడానికి ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు.రంగంలోకి దిగి వల పన్ని సీఐతో పాటు ఎస్సైని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.రెండు లక్షలు డిమాండ్ చేసినట్లుగా సమాచారం.అవుట్ పోస్టులో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు.శంషాబాద్ విమానాశ్రయంలో ఏసీబీ అధికారులకు చిక్కిన ఇద్దరు పోలీసు అధికారులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న ఏసిబి అధికారులు.నకిలీ పాస్ పోర్ట్ కేసులో తొందరగా చార్జిషీట్ దాఖలు చేయడానికి బాధితుడిని 15 లక్షల లంచం డిమాండ్ చేసిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సీఐ కనకయ్య, ఎస్ ఐ సిద్ధేశ్వర్.5 లక్షలకు బేరం కుదుర్చుకొని ఒప్పందం కుదుర్చుకున్న బాధితుడు, ఇదే విషయాన్ని అనిశా అధికారులకు వెల్లడించిన బాధితులు.అనంతరం ఏసీబీ అధికారులు వేసిన వలలో అడ్డంగా దొరికిపోయిన పోలీస్ అధికారులు.అదే విధంగా ఇద్దరి మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా బాధితుడు నుండి రెండు లక్షలు లంచం తీసుకుంటుండగా సీఐ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్టు ఔట్ పోస్ట్ పీఎస్ లో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారుల బృందం.నకిలీ పాస్ పోర్ట్ కేసులో బాధితుడు ఇప్పటికే పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చాడు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ ను అదుపులోకి తీసుకున్నాం ఏసిబి అధికారులు.నిందితులపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు.అలాగేరేపు ఉదయం నిందితులిద్దరినీ ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ విలేకరులతో పంచుకున్నారు.

## జాతి నిర్మాణంలో ఆంధ్రా యూనివర్సిటీది
# కీలక పాత్ర
### - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) కేవలం ఒక విద్యా ప్రాంగణం కాదని, వ్యక్తిత్వంతో, విలువలతో జాతి నిర్మాణంలో భాగస్వామిగా నిలిచిన భారతీయ వారసత్వ సంపదకు ప్రతీక అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఏయూ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'మెగా కల్చరల్ ఫెస్ట్ 2026'లో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఘనతను స్మరించుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ఈ స్థాయిలో ఉందంటే, ఎందరో విద్యార్థులు ఇక్కడ విద్యను పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరడమే నిదర్శనమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి పునాదులు వేసిన మహనీయుడు డాక్టర్ సీఆర్ రెడ్డికి, ఆయన ఆశయానికి అండగా నిలిచిన మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు, రామన్ ఎఫెక్ట్‌తో నోబెల్ బహుమతి సాధించిన సర్ సీవీ రామన్‌కు మనస్ఫూర్తిగా ప్రణామాలు అర్పిస్తున్నట్లు తెలిపారు.

1926లో ఉన్నత విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో మేధస్సు, సంస్కృతి, జాతి నిర్మాణం అనే మూడు మూల స్తంభాలపై ఏయూని స్థాపించారని గుర్తుచేశారు. ఇక్కడ చదువుకున్న వారు కేవలం ఉద్యోగాలు వెతుక్కోకుండా, వివిధ రంగాలలో సమాజాన్ని ముందుకు నడిపించే నాయకులుగా, మేధావులుగా, వ్యవస్థలలో మార్పు తెచ్చే శక్తిగా నిలిచారని ప్రశంసించారు. ప్రస్తుత విద్యార్థులు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. తనకు అత్యంత ఆప్తుడైన ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇదే ఆంధ్రా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎమ్మెస్సీ చేసి గోల్డ్ మెడలిస్ట్ అయ్యారని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. ఆయన ద్వారానే ఇక్కడి ప్రొఫెసర్ల ప్రతిభ, వర్సిటీ గొప్పదనం గురించి తనకు తెలిసిందని, ఇంతటి గొప్ప విశ్వవిద్యాలయానికి అతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. "నేను చాలా తక్కువ మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. కానీ ఎంత మౌనంగా ఉండాలనుకున్నా, జీవితం నన్ను కోట్లాది మంది మధ్య మాట్లాడేలా చేసింది" అంటూ ప్రసంగించారు. ప్రపంచంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఉన్నా, తరతరాలకు ప్రత్యేకమైన జ్ఞానాన్ని అందిస్తూ ఉన్నత స్థానంలో నిలిచిన వాటిలో ఏయూ ఒకటని కొనియాడారు.

## పోలింగ్‌కు ముందే.. టీవీకేకు ఎదురు దెబ్బ



**చెన్నై ఏప్రిల్ 9 (ప్రశ్న న్యూస్)** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ.. సినీ నటుడు విజయ్ పార్టీ టీవీకేకు తొలి షాక్ తగిలింది. పోటీ చేయకుండానే ఒక స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఆ పార్టీ అభ్యర్థి దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురి కావడమే దీనికి కారణం. ఎడప్పాడి శాసనసభ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్‌కు ప్రపోజర్ల సంతకాలు సరిపోలేదు. దీంతో ఆయన నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఈ నియోజకవర్గం నుంచి విజయ్ పార్టీ తరపున బరిలోకి దిగిన అరుణ్ కుమార్ నామినేషన్‌ను అధికారులు పరిశీలించారు. అయితే, నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న ప్రపోజర్ల వివరాలు ధ్రువీకరించలేకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఆ దరఖాస్తును తిరస్కరించారు. ప్రధాన అభ్యర్థితో పాటు ఆ పార్టీ వేసిన ప్రత్యామ్నాయ అభ్యర్థి నామినేషన్ కూడా ఇదే కారణంతో తిరస్కరణకు గురి కావడం గమనార్హం. మాజీ సీఎం, ఏఐఏడీఎంకే కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి వరుసగా ఆరోసారి విజయం సాధించేందుకు సిద్ధమయ్యారు. అధికార పార్టీ డీఎంకే నుంచి సి కాశీ బరిలోకి దిగారు. వీరిద్దరి నామినేషన్లు ఆమోదం పొందాయి. ఈ నెల 23న తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి.

## రాఘవ్ చద్దా కొత్త పార్టీ పెడుతున్నారా.?
### - ఆసక్తి రేపుతున్న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) యువ నేత, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా సొంత రాజకీయ పార్టీ పెట్టబోతున్నారా? అవుననే సంకేతాలిస్తూ ఆయన చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీలో నెలకొన్న విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

వివరాల్లోకి వెళితే, రాఘవ్ చద్దా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో బుధవారం ఓ వీడియోను షేర్ చేశారు. అందులో ఓ యువకుడు మాట్లాడుతూ.. "రాఘవ్ చద్దా ఏదైనా పార్టీలో చేరడం కన్నా, సొంతంగా 'జెన్ జెడ్ పార్టీ' వంటి పేరుతో యువతతో కూడిన పార్టీని ప్రారంభిస్తే మంచిది. యువత మద్దతు మీకు ఉంటుంది, మీరే గెలుస్తారు" అని సలహా ఇచ్చాడు. ఈ వీడియోను రాఘవ్ చద్దా రీపోస్ట్ చేస్తూ, "ఆసక్తికరమైన ఆలోచన" అని ఓ ఎమోజీతో కలిపి వ్యాఖ్యానించారు.ఇటీవల రాజ్యసభలో ఆప్ డిప్యూటీ నేత పదవి నుంచి చద్దాను తొలగించినప్పటి నుంచి పార్టీతో ఆయనకు దూరం పెరుగుతోంది. పంజాబ్ సమస్యలను ప్రస్తావించడం లేదని, బీజేపీ పట్ల మెతక వైఖరి అవలంబిస్తున్నారని కొందరు ఆప్ నేతలు ఆరోపించారు. మరోవైపు, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సైతం చద్దా 'రాజీ పడ్డారని' చేసిన వ్యాఖ్యలు ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలో చద్దా సొంత పార్టీ వైపు చూస్తున్నారా లేక బీజేపీలో చేరతారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే, కొత్త పార్టీ స్థాపనకు బలమైన కేడర్, నిధులు, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణం అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే ఏడాది పంజాబ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆప్‌లో ఈ అంతర్గత పోరు పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా పరోక్ష వ్యాఖ్యలు చేస్తున్న చద్దా తదుపరి అడుగు ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఆయన రాజ్యసభ సభ్యత్వం 2028 సెప్టెంబర్ వరకు ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588